ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 17-09- 2026 | సంపుటి: 17, సంచిక: 166, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై

విచారణకు ఆదేశం

అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి సంచలన ప్రకటన

దాదాపు 700 ఎకరాల్లో కేసీఆర్ ఫాంహౌస్

రెవెన్యూ రికార్డుల్లో కేవలం 123 ఎకరాలు మాత్రమే నమోదై ఉంది

మిగిలిన వందలాది ఎకరాల భూమి ఎవరిది, ఆ భూములు ఎవరి చేతులో ఉన్నాయి

తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని ఉన్నతాధికారులకు సీఎం ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజాకలం) :

తెలంగాణ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని సంచలన ప్రకటన చేశారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిధిలో ఉన్న భూములను పేదలకు, ముఖ్యంగా దళితులకు పంచుతామని ఆయన నేరుగా అసెంబ్లీలోనే ప్రకటించడం రాజకీయ వర్గాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. దళితులు ఆ ప్రాంతంలోకి వెళ్లినప్పుడు ఆ భూమిని శుద్ధి చేశారని ఆరోపించిన సీఎం, ఇప్పుడు అదే భూమిని అదే దళిత బిడ్డలకు పంచే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని సవాల్ విసిరారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ విస్తీర్ణంపై అధికారిక రికార్డులకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని రేవంత్ రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం ఆ ఫామ్‌హౌస్ దాదాపు 700 ఎకరాల్లో విస్తరించి ఉందని, కానీ కేసీఆర్ ఆయన కుటుంబసభ్యుల పేరిట రెవెన్యూ రికార్డుల్లో కేవలం 123 ఎకరాలు మాత్రమే నమోదై ఉందని వెల్లడించారు. మిగిలిన వందలాది ఎకరాల భూమి ఎవరిది, ఆ భూములు ఎవరి చేతుల్లో ఉన్నాయి, ప్రభుత్వ భూములు గానీ బినామీ ఆస్తులు గానీ ఏమైనా కలిసిపోయాయా అన్న కోణాల్లో తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను సీఎం అసెంబ్లీ నుంచే నేరుగా ఆదేశించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ ద్వారా అసైన్డ్, ప్రభుత్వ, పేదల భూములను అక్రమంగా లాక్కున్నారనే ఆరోపణలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే తీవ్రంగా పరిగణిస్తోంది. కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న భూముల లావాదేవీలు, సరిహద్దులపై ప్రభుత్వం దృష్టి సారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రెవెన్యూ అధికారులతో పాటు విజిలెన్స్ బృందాలు ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లోని సర్వే నంబర్లు, రిజిస్ట్రేషన్ పత్రాలను లోతుగా పరిశీలించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

తరువాయి 2వ పేజీలో...



విద్యా పిల్లలకు గొప్ప ఆస్తి

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

8 కోట్లతో భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించిన మంత్రి పొన్నం

కరీంనగర్ సెప్టెంబర్ 16 (ప్రజాకలం) :

పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా.. వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి ఆకలిని తరిమి అక్షరానికి అండగా నిలవడమే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.కరీంనగర్ మార్కెట్‌యార్డులో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా కలిసి సుమారు రూ.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ

తరువాయి 2వ పేజీలో...

ఉక్కుమనిషి సర్దార్ పటేల్ సంకల్పమే లేకుంటే

నేడు భారత దేశంలో తెలంగాణ ఉండేదా?




నిజాం నవాబు మెడలు వంచి సరెండర్ చేయించిన ఘనత సర్దార్ పటేల్ దే!

2 చరిత్ర పునాదులపైనే ఉజ్వల భవిష్యత్తు

భావితరాలకు పోరాట వీరుల త్యాగాలు తెలియాలి

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ విమోచన దినోత్సవం ఫొటో ఎగ్జిబిషన్ లో విద్యార్థులతో ముచ్చటించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

కలం కౌంటర్



మూడు ప్రభుత్వాలు మారినా...

పేదల ఇళ్ల స్థలాల గతి మారదా?


30 ఏళ్లుగా కాగితాలపైనే ఫ్లాట్లు.. కళ్ల ముందే భూముల అన్యాక్రాంతం!

ఊరికి పక్కనే భూములు? అయినా పేదలకు ఎందుకు దూరం?

పదేండ్లలో ప్రభుత్వ స్థలం లేదంటూ పక్క దా(ఊ)రి పట్టిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు

ఇప్పుడు కూడా ఇందిరమ్మ ఇళ్లకు స్థలం లేక సంక్షేమానికి పేదల దూరం

పేదల ఓట్లతో అధికారాన్ని అనుభవించిన నేతలు ఇళ్ల స్థలాల కోసం ముందుకొస్తారా?



అయినవోలు, సెప్టెంబర్ 16:- (ప్రజాకలం ప్రతినిధి)

పేదల సొంతింటి కలకు మూడు దశాబ్దాలుగా ఎదురుచూపులే మిగిలాయి. ప్రభుత్వాలు మారాయి.. పాలకులు మారారు.. మల్లన్న సాక్షిగా గల్లీ నుంచి రాష్ట్ర స్థాయి పదవులు అనుభవించిన నాయకులు మారారు..

తరువాయి 2వ పేజీలో...

హరీష్ మీరు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు

హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి ఫైర్



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజాకలం) : మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. "అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?" అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు.అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు.22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు.



స్వేచ్ఛ ఊరికే వచ్చింది కాదు

– ఎంపీ ఈటల

2

బీజేపీతో పొత్తు పెట్టుకోం

బీజేపీతో పొత్తుపై కేటీఆర్ క్లారిటీ..



ఢిల్లీ: 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోబోదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీలో 'ఇన్నోవేషన్ ఇన్ గవర్నెన్స్: ది స్టోరీ ఆఫ్ ఎ స్టార్టప్ స్టేట్' అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చిన ఆయన.. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిలో రాజకీయాలు, పాలన, డీలిమిటేషన్, కృత్రిమ మేధస్సు, సాంకేతికత తదితర అంశాలపై మాట్లాడారు.

తరువాయి 2వ పేజీలో...



ప్రజాకలం ఎఫెక్ట్..

కదిలిన జిల్లా యంత్రాంగం!

ప్రజాకలం కథనాలకు కదిలిన జిల్లా యంత్రాంగం

ఇంద్రేశం మున్సిపాలిటీలో అక్రమాల కలకలం..

అక్రమ నిర్మాణాలపై ఉపేక్షే లేదు..అడిషనల్ కలెక్టర్ ఫైర్!..

కూల్చిన చోటే మళ్లీ నిర్మాణం.. టౌన్ ప్లానింగ్‌కు చుక్కెదురు!..

అడిషనల్ కలెక్టర్ రంగంలోకి.. చర్యలపై ఉత్కంఠ!..



12లో

కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై విచారణకు ఆదేశం

మొదటి పేజీ తరువాయి...

ఒకవేళ ఆ భూముల్లో అక్రమాలు లేదా ప్రభుత్వ భూముల ఆక్రమణలు జరిగినట్లు రుజువైతే వాటిని స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.చట్టం ముందు ఎవరూ అతీతులు కారని, రికార్డులకు మించి ఉన్న ప్రతీ గుంట భూమి లెక్కలను బయటకు తీసి అర్హులైన పేదలకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేస్తుండటంతో, ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త రణరంగానికి తెరతీసింది.

అటవీ, అసైన్డ్, దేవాదాయ శాఖ భూములు 22ఏ నిషేధిత భూముల జాబితాలో ఉండాల్సిందేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో 1 కోటీ 2 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని, ఈ భూమి మొత్తం 22ఏ జాబితాలో ఉంటుందని, దీన్ని తొలగించే అధికారం ప్రభుత్వానికి కూడా లేదని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేసి ప్రైవేట్ పరం చేశారు. మరికొన్ని చోట్ల భయంతో అధికారులు ప్రైవేట్ భూములను సైతం 22ఏ నిషేధిత భూముల జాబితాలోకి మార్చడంతో వివాదం ముదిరిందన్నారు.

అసెంబ్లీ వేదికగా బుధవారం నాడు నిషేధిత భూములు అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ధరణి పేరుతో బీఆర్ఎస్ భారీ కుట్రకు పాల్పడిందని, తెలంగాణలో 2.50 కోట్ల ఎకరాల భూముల వివరాలు విదేశాల్లోని మాఫియా చేతికి వెళ్లాయని ఆరోపించారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో భూముల దందా చేసిందని, ప్రభుత్వ భూములను సైతం రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. 22ఏ భూముల పేరుతో ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి వల్ల తెలంగాణలో 2 కోట్ల 50 లక్షల ఎకరాల భూముల వివరాలు అన్నీ విదేశాల్లోని మాఫియా చేతికి వెళ్లాయని.. ఇది ప్రపంచంలోనే అత్యంత పెద్ద కుట్రగా చెప్పుకొచ్చారు సీఎం. ధరణి వెబ్ సైట్ మొదటగా ఎఐఈ కంపెనీకి ఇచ్చారని.. ఆ తర్వాత టెర్రాస్ కంపెనీకి కట్టబెట్టారన్నారని తెలిపారు. మన రైతుల భూముల వివరాలన్నీ బ్రిటీష్ వర్జిన్ ఐల్యాండ్ లోని కేమెన్ ఐలాండ్స్ దగ్గర ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వేదికగా కొందరు వేల ఎకరాల ఆస్తులను కొల్లగొట్టి లక్షల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. ఆ వివరాలన్నింటినీ ఆధారాలతో సహా సభ ముందుంచుతానని స్పష్టం చేశారు. ప్రధాన సమస్యలపై చర్చ జరిగితే తమ హయాంలో జరిగిన అవకతవకలు బయటపడతాయనే ఉద్దేశంతోనే ఃఖీూ అసెంబ్లీని పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నించిందని సీఎం రేవంత్ విమర్శించారు.నిజాం కాలం నాటి నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న భూసమస్యలు, 22ఏ జాబితా, కోర్టుల తీర్పులపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో నిషేధిత భూముల సమస్యను మరింత సంక్లిష్టం చేశారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై కక్షపూరిత ఆలోచనలతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఆయనతో పాటు ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉందన్నారు. సీఎం ఇంటిని 22 ఏ నిషేధిత జాబితాలోకి మంత్రి మార్చుతారా.. అది ప్రభుత్వ అధికారుల చేతుల్లో ఉంటుంది. కానీ మంత్రికి ఎలాంటి దురుద్దేశం ఉండదన్నారు. తాము చేయాల్సిన వనిని మరొకరు గుర్తుచేయాల్సిన అవసరం లేదన్నారు. 22 ఏ జాబితాలో 12 అంశాలను గుర్తించాం. హైదరాబాద్ చుట్టూ నిజాం భూములకు ఎలాంటి హద్దులు లేదని, ఇష్టం వచ్చినట్లు భూములు సొంతం చేసుకున్నారని ఆరోపించారు. సభ్యులు ఏమైనా విలువైన సలహాలు, సూచనలు చేస్తే పరిగణనలోకి తీసుకుని పేదలను మరింతగా న్యాయం చేసే నిర్ణయం తీసుకుంటామని వివరించారు.

బీజేపీతో పాత్తు పెట్టుకోం

మొదటి పేజీ తరువాయి...

డీలిమిటేషన్‌పై మద్దతు

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేటీఆర్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాల సంఖ్యను దామాషా ప్రాతిపదికన పెంచితే డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడంలో బీఆర్ఎస్‌కు అభ్యంతరం లేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉందని, మొత్తం స్థానాలను దామాషా ప్రకారం పెంచితే బిల్లుకు మద్దతు ఇస్తామని పేర్కొన్నారు.

ఏఐని స్వీకరించాలి...కృత్రిమ మేధస్సు, సాంకేతిక మార్పులపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చారు. కొత్త సాంకేతికతను స్వీకరించి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

తెలంగాణ అభివృద్ధి నమూనా...తన ప్రసంగంలో నిర్దిష్టత, అవకాశాలు అనే రెండు కాన్సెప్ట్‌ల ద్వారా తెలంగాణ అభివృద్ధి నమూనాను కేటీఆర్ వివరించారు. మౌలిక వసతులు, విశ్వసనీయమైన ప్రజా సేవల ద్వారా ప్రజలకు స్థిరమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు.. ఇన్నోవేషన్, వ్యవస్థాపకత, కొత్త అవకాశాలను ప్రోత్సహించే ఎకోసిస్టమ్‌ను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

సాగునీరు, వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాల్లో తెలంగాణ చేపట్టిన కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కరువు ప్రభావిత ప్రాంతాలకు గోదావరి జలాలను తరలించేందుకు చేపట్టిన ఇంజినీరింగ్ పరిష్కారంగా అభివర్ణించారు. 2014-15లో సుమారు 44.4 లక్షల టన్నులుగా ఉన్న తెలంగాణ వరి ఉత్పత్తి 2023-24లో 168.8 లక్షల టన్నులకు పెరిగిందని తెలిపారు.

తెలంగాణ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ గురించి వివరిస్తూ టీ-హబ్, వీ-హబ్, టీ-వర్క్స్, టాస్క్ వంటి సంస్థల పాత్రను కేటీఆర్ వివరించారు. వ్యవస్థాపకత, మహిళలకు అవకాశాలు, ప్రోటోటైపింగ్, హార్డ్‌వేర్ ఇన్నోవేషన్, యువతను పరిశ్రమలతో అనుసంధానం చేయడంలో వీటి పాత్రను ప్రస్తావించారు. తెలంగాణ ప్రభుత్వ స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో T-Hub, T-Works, WE-Hub, TASK వంటి సంస్థలు భాగంగా ఉన్నాయని రాష్ట్ర స్టార్టప్ పోర్టల్ కూడా పేర్కొంటోంది. పరిమితులను సమస్యలుగా కాకుండా నేర్చుకోవడం, మెరుగుపరచడం, అమలు చేయడంపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు కేటీఆర్ సూచించారు.

స్వేచ్ఛ ఊరికే వచ్చింది కాదు

– మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజాకలం) :

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్ర దాచేస్తే దాగేది కాదు. త్యాగాలతో కూడుకున్న తెలంగాణ చరిత్రను భావితరాలకు అందించాలన్నది మన లక్ష్యం. త్యాగం చేసిన వారి గొప్పతనం ప్రతి విద్యార్థి, యువకుని గుండెల్లో ఉండాలని అన్నారు. అందుకే ఆ త్యాగాల చరిత్ర ఎగ్జిబిషన్ ని ఈరోజు పెరేడ్ గ్రౌండ్లో దత్తాత్రేయ చేతుల మీదుగా ఆవిష్కరించుకున్నాము. దేశమంతా మూడు రంగుల మువ్వన్నెల జెండాను ఆగస్టు 15 సెప్టెంబర్ 1947 న ఎగరవేస్తే.. తెలంగాణలో మాత్రం ఆ జెండా కోసం అనేకమంది ప్రాణాలు త్యాగం చేసిన తర్వాత 17 సెప్టెంబర్ 1948 రోజున ఎగురవేసుకున్నాము. ఈరోజు మనము అనుభవిస్తున్న స్వేచ్ఛ ఊరికే వచ్చింది కాదు. అది కేవలం జెండా మాత్రమే కాదు, లక్షలాదిమంది భరతమాత ముద్దుబిడ్డలు ప్రాణ త్యాగాలు, కోట్లాదిమంది ప్రజల కష్టం. భరతమాత దాస్యశృంఖలాలు తెంచడానికి ఎంతోమంది నేలకొరిగారు. భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో కులానికి మతానికి ప్రాంతానికి సంబంధం లేకుండా కొట్లాడారు. – స్వేచ్ఛ స్వతంత్రం కోసం ఉద్యమించారు. విలీనమా, విమోచనమా, విముక్తినా అనే చర్చ లేదు ఇది ముమ్మాటికి విముక్తినే. మనకు స్వేచ్ఛ ప్రసాదించిన రోజు. ఆనాడు వందేమాతరం అంటే జైల్లో పెట్టారు.. మూడు రంగుల జెండాను ఎత్తినందుకు పరకాలలో 26 మందిని చంపారు. ఒక పత్రిక పెట్టే స్వేచ్ఛ లేదు నిజాంకాలంలో. ఖాసిం రజ్వీ మన ఆడపిల్లల మీద చేసిన అఘాయిత్యాలు చెప్పనాలవి కావని అన్నారు.

నిజాం అరాచకాలపై దాశరథి గారి లాంటి వారు పాట రాసినా..యాదిగిరి లాంటివారు పాడినా.. పత్రికలో రాసినా జైల్లో పెట్టారు, హత్య చేసినట్టు చరిత్ర చెబుతుంది. – నిర్మల్ దగ్గర ఒక రాంజీ గోండు నిజాం సైన్యం మీద చేసిన పోరాటానికి 1857 లో వారిని బంధించి ఒకే చెట్టుకు వెయ్యి మందిని ఉరివేశారని అన్నారు.

విద్యే పిల్లలకు గొప్ప ఆస్తి

మొదటి పేజీ తరువాయి...

కిచెన్‌ను బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ప్రారంభించారు. అనంతరం కిచెన్‌లో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను పరిశీలించారు.ఈ నందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. గతంలో విద్యార్థుల ఎదుగుదలకు భూములు, నిధులు వంటి ఆస్తులు ఉండేవని, ఇప్పుడు పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు. ఇటీవల జరిగిన సిఎస్ సర్వేలో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలను పరిశీలించినప్పుడు ఉన్నత చదువులు చదివిన కుటుంబాలే మెరుగైన స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన విషయాన్ని ప్రస్తావించారు. అందుకే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచుతున్నామని, ఇప్పుడు విద్యార్థులకు ఉదయమే నాణ్యమైన అల్పాహారం అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని కోరారు.ఆకలితో చదువుకు ఆటంకం ఉండొద్దు:ఆకలితో ఉన్న పిల్లవాడు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేడని మంత్రి అన్నారు. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఏకాగ్రత, జ్ఞానాత్మక సామర్థ్యం, తరగతి గది భాగస్వామ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల హాజరు, సమయపాలన, విద్యా పనితీరు మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. పేద, మధ్యత రగతి కుటుంబాలకు, ముఖ్యంగా ఉదయమే ఉపాధి కోసం వెళ్లే తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం ఆర్థికంగా, సమయపరంగా ఉపశమనం కల్పిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు వంట, ఆహార నిర్వహణ బాధ్యతల నుంచి విముక్తి పొంది బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.కరీంనగర్‌లో 49,025 మందికి అల్పాహారం:కరీంనగర్‌లో సుమారు రూ.8 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సెంట్రలైజ్డ్ కిచెన్‌కు రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యం ఉందని మంత్రి తెలిపారు. 17 మండలాల్లోని 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఈ బ్రేక్‌ఫాస్ట్ సేవలు అందుతాయని చెప్పారు. మొత్తం 49,025 మంది విద్యార్థులు ప్రతిరోజూ ప్రయోజనం పొందుతారని వివరించారు. కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల విద్యార్థులకు ఈ కిచెన్ ద్వారా అల్పాహారం అందుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా హుస్నాబాద్‌లో 16,544 మంది, మానకొండూర్‌లో 8,645 మంది, చొప్పదండిలో 7,481 మంది, కరీంనగర్‌లో 16,355 మంది విద్యార్థులు లబ్ధి పొందుతారని చెప్పారు. రాష్ట్రంలో ఇది ఆరవ కమ్యూనిటీ కిచెన్ అని మంత్రి తెలిపారు. ఇక్కడి నుంచి 17 మండలాల్లో దాదాపు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం పంపిణీ జరుగుతుందని చెప్పారు.అధునాతన యంత్రాలతో ఆహార తయారీ:కిచెన్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇడ్లీ, దోశ, పూరీ, బోండా, సాంబార్ తయారు చేసే మిషన్లు ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. పాత్రలు శుభ్రం చేసే మిషన్లు, పాల కేంద్రం, ఆహార పదార్థాల టెస్టింగ్ ల్యాబ్, కూరగాయలు కట్ చేసే మిషన్లు, కూరగాయలు కడిగే మిషన్లు, చట్నీ పౌడర్ తయారీ మిషన్లు కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. వాటి పనితీరును స్వయంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కౌంటియా దాస స్వామిజీ, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఉక్కుమనిషి సర్దార్ పటేల్ సంకల్పమే లేకుంటే

నేడు భారత దేశంలో తెలంగాణ ఉండేదా?

– నిజాం నవాబు మెడలు వంచి సరెండర్ చేయించిన ఘనత సర్దార్ పటేల్ దే!
– చరిత్ర పునాదులపైనే ఉజ్వల భవిష్యత్తు – భావితరాలకు పోరాట వీరుల త్యాగాలు తెలియాలి
– సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ విమోచన దినోత్సవం ఫొటో ఎగ్జిబిషన్ లో విద్యార్థులతో ముచ్చటించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజాకలం) :

భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి పేర్లు వింటే యువతరం నరనరాల్లో దేశభక్తి ఉప్పొంగుతుంది.. అదే స్థాయిలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ త్యాగాన్ని, ధైర్యాన్ని కూడా భావితరాలు స్మరించుకోవాలి. నాడు పటేల్ చూపిన తెగువే లేకపోతే నేడు తెలంగాణ భారత యూనియన్‌లో ఉండేది కాదని బీజేపీ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన చారిత్రక ఫొటో ఎగ్జిబిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులతో కలిసి ప్రదర్శనను వీక్షించిన ఆయన, నిజాం నిరంకుశ పాలనపై సాగిన వీరోచిత పోరాట ఘట్టాలను స్వయంగా పిల్లలకు వివరించారు.ఈ సందర్భంగా.. రాంచందర్ రావు మాట్లాడుతూ.. దేశమంతటికీ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే, హైదరాబాద్ సంస్థానానికి మాత్రం దాదాపు పదమూడు నెలల తర్వాత 1948 సెప్టెంబరు 17న స్వేచ్ఛ లభించిందని గుర్తుచేశారు. భారతదేశంలో కలవబోనంటూ మొండికేసిన నిజాం నవాబు దురహంకారాన్ని సర్దార్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో'తో తుత్తునియలు చేసి, నిజాంను పటేల్ ముందు మోకరిల్లేలా చేశారని అన్నారు. ఆ చారిత్రక లొంగుబాటు దృశ్యాలను ఈ ఎగ్జిబిషన్ కళ్లకు కడుతోందని పేర్కొన్నారు.నిజాం అణచివేతకు వ్యతిరేకంగా కొమురం భీం, రాంజీ గోండు, వందేమాతరం రామచంద్రరావు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వంటి ఎందరో యోధులు పోరాటం కొనసాగించారని కొనియాడారు. నాడు పోరాట యోధులను కదనరంగంలో నడిపించిన మహత్తర మంత్రం 'వందేమాతరం' అని, ఆ గీతాన్ని నేటి బాలలంతా సంపూర్ణంగా నేర్చుకుని, గర్వంగా ఆలపించాలని పిలుపునిచ్చారు. మన భవిష్యత్తు చరిత్ర పునాదులపైనే నిలబడుతుందని, అందుకే తెలంగాణలో ఆగస్టు 15, సెప్టెంబరు 17 తేదీల్లో రెండుసార్లు గర్వంగా మువ్వన్నెల జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పిస్తున్నామని తెలిపారు.అలాగే, రేపు (సెప్టెంబరు 17న) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలంతా తమ ఇళ్ల ముందు దీపాలు వెలిగించాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, దేశాన్ని 'వికసిత్ భారత్' వైపు నడిపించే సంకల్పానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు.

మూడు ప్రభుత్వాలు మారినా...

పేదల ఇళ్ల స్థలాల గతి మారదా?

మొదటి పేజీ తరువాయి...

కానీ అయినవోలు మండల కేంద్రంలోని నిరుపేదల ఇళ్ల స్థలాల సమస్య మాత్రం మారలేదు. మూడు దశాబ్దాల క్రితం ప్రభుత్వం పట్టాదారుల నుంచి భూమిని కొనుగోలు చేసి, ఎస్సీ, ఎస్టీ, దళిత, మైనార్టీ వర్గాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించేందుకు ప్లాటింగ్ చేసినప్పటికీ, నేటికీ ఆ స్థలాలను లబ్ధిదారులకు భౌతికంగా అప్పగించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.

పేదల ఓట్లు, మల్లన్న దయతో గల్లీ నుంచి గోల్కొండ దాకా గద్దెనెక్కి??

ఏళ్ల తరబడి "ఇళ్ల స్థలాలు వస్తాయి.. సొంతింటి కల నెరవేరుతుంది" అన్న ఆశతో పేదలు ఎదురుచూస్తున్నారు. వారి ఓట్లతో గెలిచి అధికారాన్ని అనుభవించిన నాయకులు మాత్రం ఈ సమస్యను పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పదవులు వచ్చినప్పుడు పేదల ఓట్లు గుర్తొచ్చాయి.. పదవులు దక్కిన తర్వాత అదే పేదల సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదన్న ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తోంది.

ఓటు అడిగేటప్పుడు పేదల గడపకు వెళ్లిన నేతలు.. ఇళ్ల స్థలాల కోసం పేదలు గడప తొక్కుతున్నప్పుడు ఎక్కడున్నారు?

కాగితాల్లో పేదల స్థలాలు.. క్షేత్రస్థాయిలో ఇతరుల ఆధిపత్యం??

ప్రభుత్వం కేటాయించినట్లు చెబుతున్న ఈ భూముల్లో కొంత భాగం అన్యాక్రాంతమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల కొందరు భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలుస్తోంది. ఇంకొన్ని ప్రాంతాల్లో పాత పట్టాదారులు లేదా వారి వారసుల పేర్లపై భూముల మార్పులు జరిగినట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. అసలు పేదల కోసం ఉద్దేశించిన భూముల పరిస్థితి ఏమిటి? ఎవరి ఆధీనంలో ఎంత భూమి ఉంది? ఎక్కడెక్కడ ఆక్రమణలు జరిగాయి? ఎక్కడ పట్టాలు మారాయి? ఎవరి పేర్లపై నమోదయ్యాయి? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది.

ఊరుకు చుట్టుపక్కనే భూమి.. అయినా పేదలకు ఎందుకు దూరం??

అయినవోలు ఎస్సీ కాలనీలోని సర్వే నెం. 702 లో కొంత భూమితో పాటు గ్రామ శివారులో లక్ష్మీపురం ప్రభుత్వ పాఠశాలను ఆనుకుని ఉన్న సర్వే నెం.. 474 లో కొంత ప్రభుత్వ భూమి మరియు గౌడ కులస్తుల స్మశాన వాటికను ఆనుకొని సర్వే నెం. 967 లో కొంత భూమిని ఐలోని బ్రాందీ షాపు వెనకాల సర్వే నెం. 1150 మరియు 1163 లలో కొంత భూమిని పేదల ఇళ్ల స్థలాల కోసం వినియోగించే ఉద్దేశంతో అప్పట్లో ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే మూడు దశాబ్దాలు గడిచినా లబ్ధిదారుల చేతికి ఆ స్థలాలు చేరకపోవడం దురదృష్టకరం.

భూమి ఉంది.. పేదలు ఉన్నారు.. లబ్ధిదారులు ఉన్నారు.. ప్రభుత్వ పథకం ఉంది.. మరి ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడానికి అడ్డంకి ఏమిటి?

ఇందిరమ్మ ఇళ్లకు స్థలం లేక పేదల ఆశలు ఆవిరి అవుతున్న వేళ

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా చర్యలు చేపడుతోంది. కానీ ఇంటి నిర్మాణానికి సొంత స్థలం లేని కారణంగా అర్హత ఉన్నప్పటికీ అనేకమంది నిరుపేదలు ఈ పథకానికి దూరమయ్యే పరిస్థితి నెలకొంది. ఇలాంటి కుటుంబాలకు దశాబ్దాల క్రితమే ప్రభుత్వం ఉద్దేశించిన ఇళ్ల స్థలాలను గుర్తించి, అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందిస్తే వారి జీవితాల్లో నిజమైన మార్పు వస్తుంది.

రెండో విడతలోనైనా పేదలకు న్యాయం చేయరా?

ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో అర్హత ఉన్నా స్థలం లేని పేదలను గుర్తించి, ముందుగా ప్రభుత్వ ఆధీనంలోని ఇళ్ల స్థలాలను సర్వే చేయాలి. అన్యాక్రాంతమైన భూములను గుర్తించి స్వాధీనం చేసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన మార్పులను పరిశీలించాలి. అర్హులైన అసలు లబ్ధిదారులను గుర్తించి పట్టాలు అందించాలి.అలా చేస్తే ప్రభుత్వం పేదలకు కేవలం ఇల్లు కాదు.. ఇంటికి పునాది కూడా ఇచ్చినట్టవుతుంది.

నేతల రాజకీయ లెక్కల్లో పేదల ఇళ్ల స్థలాలు కూడా భాగమేనా??

ప్రతి ఎన్నికల సమయంలో పేదల సమస్యలు రాజకీయ ప్రసంగాల్లో వినిపిస్తాయి. ఓట్ల కోసం హామీలు గుప్పించే నేతలు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను ఎందుకు మరిచిపోతున్నారన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామస్థాయిలో చొరవ చూపే నాయకత్వం ఎందుకు ముందుకు రావడం లేదన్నది ప్రజల ప్రశ్న.

ఇక మాటలు కాదు.. స్థలాలు కావాలి!

పేదలకు హామీలు వద్దు.. ప్రకటనలు వద్దు.. రాజకీయ ఫోటోలు, ప్రచార కార్యక్రమాలు అంతకన్నా వద్దు. తమ పేరుతో ఉన్న ఇళ్ల స్థలం ఎక్కడుందో చూపించి, పట్టా చేతిలో పెట్టాలని మాత్రమే పేదలు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే సమగ్ర భూసర్వే నిర్వహించి, అసలు రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ భూమి స్థితిగతులను బహిర్గతం చేయాలి. అర్హులైన పేదలను గుర్తించి వారికి న్యాయం చేయాలి. మూడు దశాబ్దాలుగా సాగుతున్న ఎదురుచూపులకు ఇకనైనా తెరపడుతుందా? పేదల ఓట్లతో అధికారాన్ని అనుభవించిన నేతలు.. పేదల ఇళ్ల స్థలాల కోసం ముందుకొస్తారా? లేక మరో ఎన్నికల వరకు ఈ స్థలాల కథ కూడా కాగితాలపైనే మిగిలిపోతుందా? ఇది పేదల ప్రశ్న మాత్రమే కాదు.. ప్రభుత్వ భూముల పరిరక్షణకు సంబంధించిన ప్రశ్న కూడా.

రెండుగా విమోచన దినోత్సవం

కేంద్ర కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి, రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరేడ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక నంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది.

ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి.

బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

మినీ వాటర్ ట్యాంక్‌కు భూమిపూజ

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాకలం):- పట్టణంలోని 10వ వార్డు కళానగర్‌లో ధోబీఘాట్ వద్ద గల మడేలయ్య దేవాలయ ప్రాంగణంలో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ నునుగొండ నరేష్, ఖాజా అజీమ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, డీఈ నాగేశ్వర్ రావు, ఏఈ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, రజకులు, వార్డు ప్రజలు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలి

– మున్సిపల్ చైర్మన్‌కు వినతి



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాకలం): మెట్‌పల్లి రైల్వే స్టేషన్ లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కనీసం ఒక నిమిషం హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని మెట్‌పల్లి డెవలప్‌మెంట్, కాన్‌స్టిట్యూయెన్సీ రీస్టోరేషన్ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. మెట్‌పల్లి ప్రాంత ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని వారు కోరారు. ఈ అంశాన్ని సంబంధిత రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని చైర్మన్‌ను విజ్ఞప్తి చేశారు.

చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలి

క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాకలం)

మండలంలోని వెల్లుల గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్. కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించగలరని అన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో నిరంతరం సాధన చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో తాండవ కృష్ణ ప్రతిభ

జడ్‌పీఎస్ఎస్ పాఠశాలలో ఘనంగా అభినందన...

బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 16 (ప్రజా కలం) ప్రతినిధి... రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు,ప్రాంతానికి గుర్తింపు తీసుకొచ్చిన తాండవ కృష్ణను జడ్‌పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి రఘుబాబు,పిఈటి కిన్నెర పద్మ,పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈనెల11నుండి13వరకు బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో తాండవ కృష్ణ తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జట్టు ప్రథమ స్థానంలో నిలిచేందుకు చేసిన కృషి,పట్టుదల,క్రమశిక్షణతో చేసిన సాధన అభినందనీయమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణను పెంపొందిస్తాయని ఆయన అన్నారు.తాండవ కృష్ణ భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.రాష్ట్ర సాయి పోటీల్లో రాణించి పాఠశాలకు కీర్తి గడించిన తాండవ కృష్ణను ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి,రాజేశ్వరి,వెంకటేశ్వర్, సునీత,సత్యనారాయణ,శివ,వసంత్, రత్నం,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– 48 వార్డు కౌన్సిలర్ కొండ అరుణ లక్ష్మన్



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాకలం)

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని 48 వార్డు కౌన్సిలర్ కొండ అరుణ లక్ష్మన్ అన్నారు. పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని 48వ వార్డు ఖాజీ మహేళ్ల స్ట్రీట్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ కొండ అరుణ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అరుణ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రీ-స్కూల్ వయసు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, అక్కడ ఆటపాటల ద్వారా విద్యను అభ్యసించడంతో పాటు పిల్లలు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. పిల్లలను ఇంటి వద్దే ఉంచితే సెల్‌ఫోన్‌లకు అలవాటు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.6 నెలల నుంచి 3 సంవత్సరాల వయసు పిల్లలకు అందించే బాలామృతాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, బాలామృతంతో పిల్లలకు నచ్చే విధంగా వివిధ రకాల వంటకాలు తయారు చేసి అందించాలని సూచించారు.అంగన్వాడీ సూపర్‌వైజర్ స్వరూపరాణి మాట్లాడుతూ ప్రతి నెల 1 లేదా 2వ తేదీల్లో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కమిటీకి కౌన్సిలర్ చైర్మన్‌గా, అంగన్వాడీ టీచర్ కన్వీనర్‌గా, మరో 9 మంది సభ్యులుగా ఉంటారని వివరించారు. బాలామృతంతో తయారు చేయగల వివిధ రకాల వంటకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా టి.హెచ్.ఆర్. పాప తండ్రి బాలామృతంతో వివిధ రకాల వంటకాలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గజాల జబిన్, తిరుమల, రిజ్వాన బేగంతో పాటు పెద్ద సంఖ్యలో తల్లులు, పిల్లలు, తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఐలాపూర్ మహిళపై దాడి ఘటన అవాస్తవం

ఐలాపూర్ మహిళపై దాడి ఘటనపై పోలీసుల వివరణ

ముఖంపై మాత్రమే జోడి చల్లారు.. మర్మాంగాలపై కారం, వివస్త్రం చేశారన్న ప్రచారం అవాస్తవం – మెట్‌పల్లి డీఎస్పీ ఏ. రాములు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్16 (ప్రజాకలం): కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో మహిళపై దాడి ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మెట్‌పల్లి డీఎస్పీ ఏ. రాములు తెలిపారు. ఆగస్టు 24న ఐలాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ ఇంటి నుంచి కనిపించకుండా పోయిందని, తన తమ్ముడితో వెళ్లిందని ఆమె భర్త కోట దుర్గయ్య ఆగస్టు 25న కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 2న ఆ మహిళ, ఆమె మరిది జగిత్యాల పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా, మహిళ స్టేట్‌మెంట్‌ను నమోదు చేసి కౌన్సెలింగ్ ఇచ్చిన అనంతరం కోరుట్ల పోలీసులు కూడా కౌన్సెలింగ్ నిర్వహించి వారిని వారి ఇళ్లకు పంపినట్లు వివరించారు. అనంతరం ఐలాపూర్‌లో ఇరువురి కుల పెద్దల సమక్షంలో పంచాయతీ జరగగా, తాను తన మరిదితోనే ఉంటానని మహిళ తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆ తర్వాత ఆమె మరిది వద్దకు వెళ్లి అతనితో కలిసి ఉంటున్న సమయంలో, అతని మొదటి భార్య బంధువులైన తల్లి, అక్క తదితరులు వారి ఇంటికి వచ్చి మహిళ ముఖంపై జోడి చల్లి కొట్టినట్లు ఫిర్యాదు అందిందన్నారు. ఈ ఫిర్యాదు మేరకు సెప్టెంబర్ 15న కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ తెలిపారు. అయితే సోషల్ మీడియాలో మహిళ మర్మాంగాలపై కారం చల్లి, ఆమెను వివస్త్రను చేశారంటూ ప్రచారం జరుగుతోందని, ప్రాథమిక విచారణలో ఆ ప్రచారంలో వాస్తవం లేదని తేలిందన్నారు. మహిళ ముఖంపై మాత్రమే జోడి చల్లినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని స్పష్టం చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, దర్యాప్తులో వెల్లడయ్యే ఆధారాల ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మెట్‌పల్లి డీఎస్పీ ఏ. రాములు తెలిపారు.

నేడు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

– జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ ఆదేశాల మేరకు



ఎండపల్లి, సెప్టెంబర్ 16 : (ప్రజా కలం ప్రతినిధి) మండల కేంద్రం లో నేడు గురువారం రోజున 9:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం నిర్వహించ నున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దొండ కృపాకర్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం లో జరిగే జాతీయ పతాకావిష్కరణ వేడుకలకు మండలంలోని ప్రజాప్రతినిధులు, పత్రికా విలేకరులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు ఉదయం 9:30 గంటలకు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంపీడీవో దొండ కృపాకర్ తెలిపారు.

రాజీవ్ నగర్ తండాలో ఎస్టీ కమిషన్ పర్యటన

సింగరేణి భూ సమస్యపై ఎస్టీ కమిషన్ విచారణ – తండా వాసులకు ఎస్టీ కమిషన్ భరోసా



పెద్దపల్లి: సెప్టెంబర్16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం 8 ఇంక్లైన్ కాలనీలోని రాజీవ్ నగర్ లంబాడి తండాను భారత జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ బుధవారం సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.ఉన్నతాధికారులతో కలిసి తండాలో పర్యటించి అక్కడి ప్రజల సమస్యలు,భూములకు సంబంధించిన వివాదాలపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ సింగరేణి 8 ఇంక్లైన్ కాలనీ పరిధిలో కొన్ని కేసులు కమిషన్ దృష్టికి వచ్చాయని,వాటికి సంబంధించి ఇప్పటికే సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.ఆయా కేసులపై మరింత స్పష్టత కోసం నేడు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించామని,రాజీవ్ నగర్ లంబాడి తండాలో ప్రజలు సుమారు 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని తెలిపారు.ప్రస్తుతం వారు నివాసం ఉంటున్న భూములకు సంబంధించి వివాదం నెలకొన్న నేపథ్యంలో భూముల పరిస్థితి,ప్రజల సమస్యలు,సంబంధిత అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించినట్లు చెప్పారు.సింగరేణి సంస్థకు పెద్ద ఎత్తున భూములు ఉన్నాయని,అవసరం లేకుండా వ్యక్తులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు.ఈ భూముల సమస్యకు సంబంధించి సింగరేణి సంస్థ సీఎండీకి లేఖ రాసి,ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు.ఒక ప్రాంతంలో 12 సంవత్సరాలుగా నివాసం ఉంటే హక్కులు పొందే అంశానికి సంబంధించి చట్టవరమైన నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ అంశానికి సంబంధించి భూముల రికార్డులు, హక్కులు,ఇతర చట్టపరమైన అంశాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.రాజీవ్ నగర్ లంబాడి తండా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ జిల్లా,రెవెన్యూ,సింగరేణి,జిల్లా అధికారులు,తదితర శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు

స్థంభంపల్లిలో వన మహోత్సవం



వెల్గటూర్, సెప్టెంబర్ 16, ప్రజాకలం, ప్రతినిధి: వెల్గటూర్ మండలంలోని స్థంభంపల్లి గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలు, నాయకులు రెండు వందల మొక్కలను విరివిరిగా నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సర్పంచ్ భూపెల్లి రాజయ్య, ఉప సర్పంచ్ యాగండ్ల గంగయ్య ఆధ్వర్యంలో గ్రామ శివారులో గల పెద్ద చెరువు పక్కన గల ఖాళీ స్థలాన్ని గుర్తించారు. అక్కడ వేప, కానుగతో పాటుగా వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ ఇక్కడ నాటిన మెక్కలకు ప్రతిరోజు నీళ్ళను అందించి, కంచె వేసి పశువుల బారిన పడకుండా కాపాడాలని ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. వేరొక ప్రాంతాన్ని గుర్తించి మరొక మూడు వందల మొక్కలను నాటనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల రాజేందర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

పోషణ మాసంలో అన్న ప్రాసన కార్యక్రమం

పాల్గొన్న గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అండాలు



ఎండపల్లి, సెప్టెంబర్ 16 : (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని గుల్లకోట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణ లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. గ్రామ సర్పంచ్ మల్లేశ్ గౌడ్ మాట్లాడుతూ బాలింతలు చిన్నపిల్లలకు పోషణ ఆహారం ఎలా తీసుకోవాలనేది బాలా మృతం గురించి పిల్ల తల్లులకు వివరించడం జరిగింది. సిరిలక్ కంటే ఆ బాలమృతం లో ఎక్కువ పోషకాలు ఉన్నాయని దానివల్ల పిల్లల మెదడు ఎదుగుదలకు చాలా తోడ్పడుతుందని పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రు పాలు తాగించాలని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిది పోషకాలు ఉండేలా బాలామృతం, పాలు, పప్పు దినుసులు ఆకుకూరలు అన్ని పోషకాలు ఉండేలా రోజు అంగన్ వాడి సెంటర్ లో ఇవ్వడం జరుగుతుంది, గర్భవతి నుంచి ప్రసవ అనంతరం చిన్నపిల్లలకు కూడా పోషక ఆహారాలు అందజేయడం జరుగు తుంది. పుట్టిన బిడ్డ కు ఐదు సంవత్సరాల వరకు మెదడు ఎదుగుదల ఉంటుంది కాబట్టి పిల్లలకు కచ్చితంగా పోషహారాలు తినిపించాలని సూచించారు. 6 నెలల నిండిన పాపకి అన్న ప్రాసన చేసిన గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అండాలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమురయ్య, అంగన్ వాడీ టీచర్లు సువర్ణ, భూలక్ష్మి, పుష్పలత, గంగ జమున, ఆశ వర్కర్లు, పిల్ల తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్



ధర్మారం, సెప్టెంబర్ 16 : (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలోని కమ్మరిఖాన్ పేట గ్రామం లో గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ సరుకులు తీసు కోవడం లో పారదర్శకత, తొందరగా తీసుకోవచ్చని ఈ స్మార్ట్ రేషన్ కార్డు తో రాష్ట్రం లో ఎక్కడయినా రేషన్ సరుకులు తీసుకో వచ్చని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియో గించుకోవాలని వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, జిపిఓ, వార్డు సభ్యులు, ఎమ్ ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, వివోఏ లు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్. జి.ఎఫ్ క్రీడా పోటీలు



గొల్లపల్లి సెప్టెంబర్ 16 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడా పోటీలు ముగిశాయి . మండల స్థాయిలో జరిగిన ఈ ఎస్.జి.ఎఫ్ క్రీడా పోటీలలో 300 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులో నుండి సుమారుగా 144 మంది విద్యార్థులు జగిత్యాల జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని అని ఎస్.జి.ఎఫ్ మండల చైర్మన్, ఏం.ఈ.ఓ చెరుకు రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలను మండలంలోని పిఈటి,పీడీలు నిర్వహించగా వారిని అభినందించారు.

ప్రజా కలం
గురువారం, సెప్టెంబర్ 17, 2026

అనవసర వివాదాలతో బ్రిక్స్

ఢిల్లీ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన అధికారిక గాలా డిన్నర్ మెనూ ప్రస్తుతం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది. ప్రపంచ దేశాల అధినేతలను ఆహ్వానించి ఇచ్చిన ఈ విందులో పూర్తిగా శాకాహార వంటకాలను మాత్రమే వడ్డించడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు ప్రారంభించారు. దేశంలో సుమారు 80 శాతం మంది మాంసాహారులే ఉన్నారంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి.ఈ విందులో సాంప్రదాయ భారతీయ రుచులను ప్రతిబింబించేలా మిల్లెట్లు, వివిధ ప్రాంతీయ వెజిటేరియన్ వంటకాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రదర్శించింది. ప్రసిద్ధి చెందిన రకరకాల శాఖాహార వంటకాలతో పాటు ప్రత్యేక డిజర్టను ఈ మెనూలో చేర్చారు. అయితే అంతర్జాతీయ అతిథుల కోసం ఏర్పాటు చేసిన ఈ విందులో కేవలం శాఖాహారానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడంపై రాహుల్ గాంధీ పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు విసిరారు.రికార్డు కోసం చెబుతున్నా.. 80 శాతం మంది భారతీయులు మాంసాహారులే. భారతీయ నాన్-వెజ్ ఆహారం చాలా రుచికరంగా ఉంటుంది.. నా సోదరి ప్రియాంక చేసే చోలే భటూరే లాగానే అంటూ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ఒక ఫొటోను షేర్ చేస్తూ సెటైర్లు వేశారు. అంతర్జాతీయ వేదికలు, సదస్సుల సమయంలో భారతదేశపు గొప్పతనాన్ని, విభిన్న సంస్కృతులను ప్రతిబింబించేలా ఆహార మెనూ ఉన్నప్పటికీ, దీనిపై కాంగ్రెస్ పార్టీ అనవసరమైన వివాదం సృష్టిస్తోందని అధికార బీజేపీ మండిపడింది.కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తదితర బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బ్రిక్స్ దేశాల అధినేతలకు వడ్డించిన ఆహారంపై కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం నమ్మశక్యంగా లేదని, రుచికరమైన, పోషక విలువలు కలిగిన భారతీయ శాకాహార వంటకాలను విదేశీ అతిథులు ఎంతో ఆస్వాదించారని అంటున్నారు. దేశం గర్వించదగిన అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేయడంపై దృష్టి పెట్టాల్సింది పోయి, కేవలం డైనింగ్ టేబుల్ మెనూపై వివాదం రాజేయడం విపక్షాల సంకుచిత రాజకీయాలకు నిదర్శనమని కమలనాథులు విమర్శిస్తున్నారు. మరో వైపు బ్రిక్స్ దేశాల మధ్య మరింత లోతైన సహకారం అవసరమని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు రెండో, చివరి రోజు ఆయన ప్రసంగించారు. ప్రపంచ వ్యవహారాలను శక్తి ఆధారంగా నిర్దేశించే విధానం సరికాదంటూ 'బలవంతుడిదే రాజ్యం అనే తర్కం చెల్లదని, దానిని చాలా కాలం క్రితమే విస్మరించి ఉండాల్సింది' అని అన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధ, వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, తయారీ, సాంకేతిక ప్రతిభకు సంబంధించి ఐదు కార్యక్రమాలను జిన్‌పింగ్ ప్రకటించారు. కృత్రిమ మేధ రంగంలో సహకారాన్ని పెంచేందుకు బ్రిక్స్ ఏఐ ఓపెన్ సోర్స్ కమ్యూనిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.ప్రత్యేక ఏఐ సదస్సులు, శిక్షణ కోర్సులు నిర్వహించాలని సూచించారు. వాణిజ్యం, పెట్టుబడుల రంగంలో బ్రిక్స్ ప్రత్యేక ఆర్థిక మండలి భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని చైనా ప్రతిపాదించింది. వచ్చే ఏడాది బ్రిక్స్ సేవల వాణిజ్య ఫోరమ్‌ను చైనాలో నిర్వహించనున్నట్లు తెలిపింది. డిజిటల్ ఎకోసిస్టమ్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్ ద్వారా సభ్యదేశాల సమన్వయాన్ని పెంచాలని జిన్‌పింగ్ సూచించారు. సైన్స్, టెక్నాలజీలో మరింత అభివృద్ధి కోసం బ్రిక్స్ ఇంజినీర్ కల్టివేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని జిన్‌పింగ్ ప్రతిపాదించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, గ్లోబల్ సౌత్ దేశాలతో ఉన్న సన్నిహిత సంబంధాలను బ్రిక్స్ దేశాలు ఉపయోగించుకుని సరఫరా గొలుసులను పరిరక్షించాలని, సమగ్ర మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని జిన్‌పింగ్ అన్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ప్రసంగించిన జిన్‌పింగ్.. 'నియమాలు లేని ప్రపంచం ట్రాఫిక్ లైట్లు లేని కూడలి లాంటిది. అక్కడ గందరగోళం. అస్తవ్యస్త పరిస్థితులు దాదాపు ఖాయంగా ఉంటాయి' అని అన్నారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో చట్టబద్ధ పాలనను సమిష్టిగా కాపాడాలని గ్లోబల్ సౌత్ దేశాలకు జిన్‌పింగ్ పిలుపునిచ్చారు.ప్రస్తుతం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తున్న పశ్చిమాసియా పరిణామాలపై బ్రిక్స్ దేశాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. ఎలాంటి అంతర్జాతీయ సమస్యనైనా సైనిక చర్యల ద్వారా పరిష్కరించలేమని పేర్కొన్నాయి. సమస్యలను పరిష్కరించేందుకు నిరంతర చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాలే ప్రధాన మార్గాలని తేల్చిచెప్పాయి.ఏకపక్ష సైనిక చర్యలకు వ్యతిరేకంగా బ్రిక్స్ దేశాలు తమ ఆందోళనను వ్యక్తం చేశాయి. ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం అన్ని దేశాలు దౌత్య మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చాయి.మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సమగ్ర సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. ప్రస్తుత ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా అంతర్జాతీయ సంస్థల్లో ప్రాతినిధ్యం, నిర్ణయాధికార వ్యవస్థల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాయి. భద్రతా మండలి సంస్కరణల అంశాన్ని బ్రిక్స్ సదస్సులో భారత్ మరోసారి బలంగా ప్రస్తావించింది.భారత్ నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో 'మానవాభివృద్ధే ప్రథమం.. ప్రజల సంక్షేమమే ధ్యేయం' అనే దృక్పథానికి ప్రాధాన్యం ఇచ్చారు. బ్రిక్స్ కూటమి విస్తరిస్తున్న కొద్దీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అంశాలపై మరింత దృష్టి పెట్టాలని నిర్ణయించారు.ఆర్థిక ప్రగతితో పాటు ఆరోగ్యం, ఆహార భద్రత, ఇంధన భద్రత, ప్రజల సంక్షేమం వంటి అంశాలను కూడా అభివృద్ధిలో కీలక భాగాలుగా చూడాలని డిక్లరేషన్‌లో పేర్కొన్నారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లపైనా బ్రిక్స్ దేశాలు ఉమ్మడి వైఖరిని ప్రకటించాయి. ప్రపంచ సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం, ఆహార-ఇంధన భద్రతను పెంచడం వంటి అంశాలపై సహకారాన్ని విస్తరించాలని నిర్ణయించాయి.

కూరగాయలు సాగు చేస్తే సబ్సిడీ లభిస్తుంది

– జగిత్యాల జిల్లా ఉద్యాన అధికారి లత



వెల్గటూర్, సెప్టెంబర్ 16, ప్రజాకలం, ప్రతినిధి :

కూరగాయలు సాగు చేస్తే ప్రభుత్వం ద్వారా ఎకరానికి రూ.లక్ష సబ్సిడీ లభిస్తుందని జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి కె. లత అన్నారు. బుధవారం ధర్మపురి మండలంలోని రాజారాం గ్రామంలో ముత్యాల నర్సయ్య పందిరి సాగు చేస్తుండగా ఆయన తోటని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎలినినో ప్రభావంతో తెలంగాణలో సరిపడినంత వర్షం పడలేదని అన్నారు. రైతులు వారి వ్యవసాయ క్షేత్రాలలో కూరగాయలను సాగు చేయాలని తెలిపారు. కూరగాయల తోట సాగుచేసిన వారికి ప్రభుత్వం ద్వారా సబ్సిడీ లభిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి వంశీ కృష్ణ రైతులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలను నిర్ణీత సమయాల్లో పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ - నిర్మాణ భవనాలు, జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



జగిత్యాల /బుగ్గారం, ప్రతినిధి సెప్టెంబర్ 16(ప్రజా కలం): జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులు, నిర్మాణంలో ఉన్న భవనాలు, జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ నాణ్యతలను సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నాపూర్ గ్రామంలోని వీవో భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించిగా ఈ భవన నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు అధికారులు వివరించారు. అనంతరం చిన్నాపూర్ గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. పంచాయతీ భవన నిర్మాణానికి ద్వారా రూ.20 లక్షల నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. అనంతరం బుగ్గారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ భవన నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.1.43 కోట్ల నిధులు కేటాయించినట్లు అధికారులు వివరించారు. నిర్మాణ పనుల నాణ్యతతో వేగవంతం గా పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, మంజూరైన నిధులను నిబంధనల మేరకు సక్రమంగా వినియోగిస్తూ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బుగ్గారం మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పదవ తరగతి గదిలో విద్యార్థులతో పాటు 20 నిమిషాలు ఉపాధ్యాయుడు బోధిస్తున్న సైన్స్ పాఠ్యంశాన్ని నిశితంగా పరిశీలించారు. తరగతి గదిలో ప్రతి విద్యార్థి శ్రద్ధతో విద్య నేర్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధనా సౌకర్యాలు, తరగతి గదులు, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల విద్యా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.పాఠశాలలోని గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేసినట్లు అధికారులు వివరించారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, విద్యా సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో పాటు మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఈవో కె. రాము, ఈ ఈ పి ఆర్ ఎన్. లక్ష్మణరావు, సబ్ డివిజన్ ధర్మపురి కె. గోపాల్, బుగ్గారం యంపీడీఓ ఎం. సుమంత్, బుగ్గారం యం ఆర్ ఓ వినోద్, యంపిఓ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఆటల్లో సత్తా చాటుతున్న అన్నాచెల్లెళ్లు

– రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీహంష్, శ్రీనిధి ఎంపిక



పెద్దపల్లి:సెప్టెంబర్ 16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ కాల్వ శ్రీరాంపురం మండలం పెగడపల్లి సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ విద్యార్థులు,అన్నాచెల్లెళ్లు కోడారి శ్రీహంష్,శ్రీనిధి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.కూనారం గ్రామానికి చెందిన జాతీయ ఆర్చరీ క్రీడాకారుడు,పోలీస్ కానిస్టేబుల్ కోడారి సంపత్ పిల్లలైన ఆరో తరగతి విద్యార్థి శ్రీహంష్ టేబుల్ టెన్నిస్‌లో, మూడో తరగతి విద్యార్థిని శ్రీనిధి యోగాలో జిల్లా స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శ్రీహంష్ ఈ నెల 17, 18, 19న హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొననుండగా,శ్రీనిధి రామగుండంలో జరిగిన జిల్లా పోటీల్లో విజయం సాధించి తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించింది.తండ్రి ప్రేరణతో పాటు కోచ్ కొమురోజు శ్రీనివాస్, పీఈటీ నరేష్ ల శిక్షణలో రాణిస్తున్న ఈ చిన్నారుల ప్రతిభను పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్, ఉపాధ్యాయులు,గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందిస్తూ,భవిష్యత్తులో వీరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ మెరవాలని ఆకాంక్షించారు.

అర్హులైన గిరిజనులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

– జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్

– జిల్లా అధికారులతో సమీక్షించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు, జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,సెప్టెంబర్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో గిరిజనుల సంక్షేమం,అభివృద్ధి,హక్కుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి జిల్లా అధికారులతో గిరిజనుల సంక్షేమం,ప్రభుత్వ పథకాల అమలు,మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ మాట్లాడుతూ.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు సిఫారసుల ఆధారంగా జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని,అటువంటి పరిస్థితులను సరిదిద్దాలని సూచించారు.అర్హత కలిగిన ఎస్టీ కుటుంబాలకు ఎలాంటి సిఫారసులకు తావులేకుండా నిబంధనల ప్రకారం ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అర్హులైన ప్రతి ఎస్టీ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్...గిరిజన కుటుంబాలు నివసించే ప్రతి ఇంటికీ తాగు నీటి కుళాయి కనెక్షన్ ఉండేలా అధికారులు చర్యలు తీసుకో వాలని జాటోత్ హుస్సేన్ సూచించారు.నీటిని వృథా చేయకుం డా పొదుపుగా వినియోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించా లని తెలిపారు.గ్రామ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి కనెక్షన్ ఉందో లేదో పరిశీలిం చాలని,నీటి వృథాజరగకుండా చర్యలుతీసుకోవాలని సూచించారు.

గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యత

పట్టణాలు,గ్రామాల్లో ఎస్టీ ప్రజలు నివసించే ప్రాంతాల్లో రహదారులు,డ్రైనేజీ,ఇతర మౌలిక వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు సూచించారు.గిరిజన ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణను సక్రమంగా చేపట్టాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో అవసరమైన రహదారులు,వంతెనలకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొత్తం సుమారు 7.9 లక్షల జనాభా ఉండగా,అందులో సుమారు 12 వేల మంది ఎస్టీ జనాభా ఉన్నారని తెలిపారు.జిల్లాలో ఎస్టీ జనాభాలో ప్రధానంగా ఎరుకల,లంబాడా సామాజిక వర్గాల వారు ఉన్నారని వివరించారు.ఎస్టీ జనాభాలో అధిక శాతం కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నందున వారి ఆర్థిక,సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఎస్టీలకు 204 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

పెద్దపల్లి జిల్లాలో ఎస్టీ వర్గాలకు 204 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా,ఇప్పటివరకు 46 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి,అర్హులైన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

2310 ఇళ్లకు సౌర విద్యుత్ ప్యానెళ్ల ఏర్పాటు

ధర్మారం మండలం నంది మేడారం గ్రామాన్ని పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద మోడల్ గ్రామంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.గ్రామంలోని 2,310 ఇళ్లకు సౌర విద్యుత్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో తాగునీరు,పారిశుద్ధ్యం,రహదారులు,విద్య,వైద్యం, ఉపాధి,భూ సమస్యలు,ఇతర మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ కుటుంబాలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి,సంబంధిత శాఖల సమన్వయంతో నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎస్టీ కమిషన్ డైరెక్టర్ పి.కళ్యాణ్ రెడ్డి,అదనపు కలెక్టర్లు జె.అరుణ శ్రీ,బి. శ్రీరాములు,డిసిపి రాంరెడ్డి,గిరిజన అభివృద్ధి అధికారి సంగీత,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

మహిళల గాయత్రీ మాత కుంకుమార్చన



గొల్లపల్లి, సెప్టెంబర్ 16 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండల కేంద్రంలోనీ స్థానిక గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శచీ దేవి సహిత ఇంద్ర మూర్తి స్వరూప శిల్పి బ్రహ్మ పూజ శ్రీ సూక్త హవన విశ్వకర్మ హోమం మహిళామణులచే గాయత్రీ మాత అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కుంకుమార్చన సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల ఆధ్యాత్మిక నామస్మరణలతో మార్మోగింది. మహిళలు మంగళహారతులు సమర్పించి కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని గాయత్రీ మాతను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు బ్రహ్మ శ్రీ ఎదులాపురం భాస్కరాచారి, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోలుక రాజ గణేష్,రేవెల్లి తిరుపతాచారి, కట్ట సత్యనారాయణ చారి, కొత్తపల్లి తిరుపతి చారి తదితరులు పాల్గొన్నారు.

చక్రపాణి కుటుంబానికి రూ.50 వేలు అందజేత



వెల్గటూర్, సెప్టెంబర్ 16, ప్రజాకలం, ప్రతినిధి : వెల్గటూర్ మండలంలోని గొడిసెలపేట గ్రామానికి చెందిన తంగల్లవల్లి చక్రపాణి అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతి చెందగా బిఆర్ఎస్ మండల నాయకులు దాతల ద్వారా రూ. 50వేలు జమచేసి బుధవారం ఆయన కుటుంబానికి అందజేశారు. కాగా తంగళ్ళపల్లి చక్రపాణి మలి దశ ఉద్యమంలో ముందుండి, రెండు దశాబ్దాల పాటు బిఆర్ఎస్ పార్టీకి సేవలందించిన విషయం అందరికి తెలిసినదే. కాగా ఆయన అకాల మరణం పట్ల పలు పార్టీలకు సంబంధించిన నాయకులు బాధను వ్యక్తం చేస్తు ఆయన చిత్ర పటానికి నివాళ్లు అర్పించారు.

కోటిలింగాలలో "పుష్కర" పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్

వెల్గటూర్, సెప్టెంబర్ 16, ప్రజాకలం, ప్రతినిధి :

జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని కోటిలింఎగాల గ్రామంలో గల కోటేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాజ గౌడ్ బుధవారం సందర్శించి, అక్కడ జరుగుతున్న గోదావరి పుష్కర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027 లో జరుగనున్న గోదావరి పుష్కరాలకు దేశంలోని నలుమూలల నుంచి భారీగా భక్తులు పుణ్య స్నానాలకోసం కోటిలింగాలకు తరలి రానున్నారని అన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి పనులను చేపడుతున్నారో అక్కడున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోటిలింగాల ఆలయ పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా 4.5 కోట్లు మంజూరు కాగా ఆలయ నిర్మాణం పనులను నాణ్యతా ప్రమాణాలను పాటించి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించేందుకోసం వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అక్కడ గల పుష్కర ఘాట్లు, విద్యుత్ స్తంబాలు, రహదారులు, పార్కింగ్ తదితర అంశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా, మెరుగైన వసతులు కల్పించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, ప్రణాళిక ప్రకారం పని చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాల సమయంలో కోటిలింగాలకు వచ్చే విఐపి లకు అవసరమైన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు పలు రకాల సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన కవిత



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 17 (ప్రజాకలం):

కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన ఇన్‌చార్జి డాక్టర్ రఘు, ఆయన కుటుంబ సభ్యులను పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రఘు తల్లి పుష్పలత ఇటీవల మృతి చెందడంతో బుధవారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలోని వారి నివాసానికి కవిత వెళ్లారు. ఈ సందర్భంగా పుష్పలత చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించిన కవిత.. కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. రఘు తల్లి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పునుగోటి పవన్‌రావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, ఇస్మాయిల్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరస్వామి ఆలయ ఉండి లెక్కింపు



వెల్గటూర్, సెప్టెంబర్ 16, ప్రజాకలం, ప్రతినిధి :జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని కోటిలింగాలలో గల కోటేశ్వరస్వామి ఆలయ ఉండి లెక్కింపు బుధవారం నిర్వహించారు. కాగా రూ. 1,89,958 నగదు, 3. 5 గ్రాముల మిశ్రమ బంగారం, 210 గ్రాముల వెండి ఉండి ద్వారా ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ ఎన్. సుప్రియ, ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, ధర్మకర్తలు గుమ్ముల వెంకటేష్, రవి, కోటిలింగాల గ్రామ సర్పంచ్ కోటయ్య, పంచాయతీ కార్యదర్శి ఎన్. శైలజ, ఆలయ అర్చకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దుర్భాషలు..

ఓ వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు



మల్లాపూర్, సెప్టెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి): అటవీ ప్రాంతంలో అక్రమంగా టేకు కలప నరికివేత జరుగుతోందంటూ ఓబులాపూర్, ఓబులాపూర్ ఎస్టీ తండా గ్రామస్తులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు ఆధారంగా పత్రికల్లో వార్త ప్రచురించిన విలేకరులు రుద్రా రామ్ ప్రసాద్, మోర సతీష్‌లను ఓ వ్యక్తి ఫోన్‌లో దుర్భాషలాడుతూ బెదిరించినట్లు పేర్కొంటూ మల్లాపూర్ మండల జర్నలిస్టులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బెదిరింపులకు సంబంధించిన ఆడియో రికార్డింగ్‌ను పోలీసులకు అందజేశారు. జర్నలిస్టులను బెదిరించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు విలేకరులకు రక్షణ కల్పించాలని కోరుతూ బుధవారం మల్లాపూర్ ఎస్ఐ అనిల్‌కు జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా, రాష్ట్రస్థాయి జర్నలిస్టుల సహకారంతో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేయనున్నట్లు జర్నలిస్టులు తెలిపారు.

కుటుంబ కలహాలకు అంగన్వాడీ టీచర్ బలి

– చున్నీతో మెడ బిగించి హత్య చేసిన భర్త

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాకలం) : కోరుట్ల పట్టణంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ భర్త తన



భార్యను చున్నీతో మెడ బిగించి హత్య చేసిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పట్టణంలోని ప్రకాశం రోడ్డులో నివాసముంటున్న అన్నం నరేశ్, లక్ష్మి దంపతుల మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నరేశ్ కథలాపూర్ సబ్‌స్టేషన్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తుండగా, లక్ష్మి అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బుధవారం భార్యాభర్తల మధ్య మరోసారి తీవ్ర వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ఈ గొడవ తారస్థాయికి చేరడంతో నరేశ్ క్షణికావేశంలో భార్య లక్ష్మి మెడకు చున్నీ బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు తెలుస్తోంది. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కోరుట్ల పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు దారితీసిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

టెట్ గడువు మూడేళ్లకు పెంపు

– ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు నిరాకరణ విచారకరం

– టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్యామ్‌సుందర్, భూమేశ్వర్

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాకలం)

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణత సాధించేందుకు సుప్రీంకోర్టు గతంలో విధించిన రెండేళ్ల గడువును మూడేళ్లకు పొడిగించినప్పటికీ, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వకపోవడం విచారకరమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తీరుకోవెల శ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ అన్నారు. 2010 ఆగస్టు 23కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించిందని తెలిపారు. టెట్‌ను ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తూ, ఉపాధ్యాయులకు వీలైనన్ని అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించిందన్నారు. ఉద్యోగ విరమణకు ఐదేళ్లకు పైగా సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు రెండేళ్లలో తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు గత ఏడాది సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ)తో పాటు పలు ఉపాధ్యాయ సంఘాలు, తెలంగాణ సహా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్లు దాఖలు చేశాయని పేర్కొన్నారు. మే 13న రివ్యూ పిటిషన్లపై వాదనలు పూర్తయ్యాయని, తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం మే 29న తీర్పు వెలువరించిందన్నారు. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం రివ్యూ పిటిషన్లను తిరస్కరించిందని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని ఎన్‌సీటీఈ, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్న అంశాన్ని వరిగణనలోకి తీసుకోకుండా మినహాయింపు నిరాకరించడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23ను సవరించి, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

– టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి.సంజయ్ కుమార్



పెద్దపల్లి:సెప్టెంబర్16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) తెలంగాణలో ఉన్న దేవాదాయ,సీలింగ్,అసైన్డ్ భూములను గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా విక్రయిస్తూ ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నాయి.ప్రభుత్వాల ఈ ప్రజా వ్యతిరేక చర్యల వల్ల భవిష్యత్తు తరాలకు భూములు లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది అని టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి.సంజయ్ కుమార్ మండిపడ్డారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 22ఎ నిషేధిత భూముల పరిరక్షణను డిమాండ్ చేస్తూ సంజయ్ కుమార్ నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి రమేష్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంజయ్ కుమార్,మాజీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తమ బంధువులకు,ప్రైవేట్ సంస్థలకు విలువైన భూములను ధారాదత్తం చేస్తూ ప్రజా ఆస్తులను దోచిపెడుతున్నాయని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఎంత భూమిని ప్రైవేటు కంపెనీలకు ఇచ్చారో,ఇతర సంస్థలకు ఎంత విస్తీర్ణంలో కట్టబెట్టారో తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.22ఎ పరిధిలోని భూముల అక్రమ కేటాయింపులను నిలిపివేసి,భూములను కాపాడాలని కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ, కోటగిరి పాపయ్య,అందే భాస్కర్ చారి, ఎం.డి.వాజీద్,పెరక శ్రీనివాస్,నంఘపు రాజు,కోల కిషన్,చందర్,ఓదెలు,కీర్తి సత్తయ్య,దేవనపల్లి లక్ష్మణ్,చిటికెల రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత శిఖరాలు

– అంతర్జాల నేరాలపై 1930 కి ఫిర్యాదు చేయండి

– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్



పెద్దపల్లి:సెప్టెంబర్ 16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ,కష్టపడి చదువుకొని ఉన్నతమైన స్థానాలను సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్ పిలుపునిచ్చారు.స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార నంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన నదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీమతి శ్రీనిజ కోహిర్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలను,అంతర్జాల నేరాల ప్రమాదాలను క్షుణ్ణంగా వివరిన్తూ,ఎక్కడైనా మత్తు పదార్థాల అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప రక్షక భట నిలయంలో,గ్రామ పంచాయతీలో లేదా 15100 ఉచిత సహాయక సంఖ్యకు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సమాచారం అందించాలని కోరారు.అంతర్జాల నేరాల బారిన పడి నష్టపోతే నేరం జరిగిన మొదటి గంట లోపే 1930 ఉచిత సహాయక సంఖ్యకు ఫిర్యాదు చేయాలని సూచిస్తూ,విద్యార్థులు ఏవైనా నేరాల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.విద్యార్థులంతా కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని,తోటి విద్యార్థులతో ఆదర్శవంతంగా మెలగాలని పిలుపునిస్తూ, ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి తగిన సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ నదస్సులో అంతర్జాల నేర విభాగ ఉపరిశోధకుడు మారుతి,ఎంఈఓ సురేందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,మహిళా రక్షక భట అధికారిణి నాగరాణి,ఉపాధ్యాయులు,ప్రధాన న్యాయ సహాయక సలహాదారు నుచ్చు శ్రీనివాస్, న్యాయవాదులు తాని నరేష్,ఠాకూర్ హనుమాన్ సింగ్,ఆర్.జాన్సీ,శరత్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

అందుబాటులో లేని వైద్యాధికారులు.. ప్రజలకు తప్పని తిప్పలు!

– వర్షాకాలంలో విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు..

– ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలపై ప్రజల ఆందోళన.

– ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఎందుకు?

– అధికారుల తీరుపై విమర్శలు.. ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్

సెప్టెంబర్ 16 ప్రజాకలం ప్రతినిధి: (జనగాం/కొడకండ్ల)

వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న వేళ ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. అయితే జనగాం జిల్లా పరిధిలోని పి హెచ్ సి కొడకండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సంబంధిత ఆరోగ్య సిబ్బంది అందుబాటులో లేకపోతున్నారంటూ పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు.

వ్యాధులు పెరుగుతున్న వేళ.. వైద్యులు ఎక్కడ?

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో జ్వరాలు, జలుబు, దగ్గు తదితర సీజనల్ అనారోగ్య సమస్యలతో ప్రజలు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలే పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రధాన వైద్య ఆధారంగా ఉంటాయి. ఇలాంటి సమయంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో లేకపోతే రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు.

ప్రభుత్వ జీతాలు.. ప్రజలకు సేవల మాటేమిటి?

ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వైద్య సిబ్బందిని నియమించి జీతభత్యాలు చెల్లిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సేవలు అందుబాటులో లేకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా? రోగులకు నిరంతర వైద్య సేవలు అందుతున్నాయా? అనే అంశాలపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించాలివర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కొడకండ్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల పరిస్థితిపై సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులను గుర్తించాలని కోరుతున్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

మల్లాపూర్, సెప్టెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి): అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై ఏ. అనిల్ కుమార్ తెలిపారు. మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామ శివారులో పోలీసులు తనిఖీలు నిర్వహించగా అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుబడ్డాయని పేర్కొన్నారు. వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.



రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

– జిల్లా స్థాయి ర్యాంకింగ్ పోటీల్లో మూడు పతకాలు



సుల్తానాబాద్,సెప్టెంబరు 16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

టేబుల్ టెన్నిస్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఇటీవల సుల్తానాబాద్‌లోని ఎస్ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు పతకాలు సాధించి 17న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అర్హత సాధించారు.15 సంవత్సరాల బాలుర విభాగంలో ఎన్.సహర్ష్ బంగారు పతకం సాధించాడు.13 సంవత్సరాల బాలుర విభాగంలో పి.కౌశిక్,శ్రీతన్ దీక్షన్ కాంస్య పతకాలు సాధించారు.వీరి ప్రతిభకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్,ప్రిన్సిపల్ కృష్ణ ప్రియ హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన టేబుల్ టెన్నిస్ కోచ్ సత్యనారాయణను అభినందించారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ,పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు.క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు పాఠశాల తరపున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత,మేనేజర్ శివ,పీఈటీలు సతీష్,జ్యోతి పాల్గొన్నారు.

ఆరోగ్యమే నారీమణికి అసలైన నిధి

– నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ఇన్చార్జి అనూష



పెద్దపల్లి:సెప్టెంబర్16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఆరోగ్యమే మహిళలకు అసలైన ఆస్తి అని,వారు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ఇన్చార్జి అనూష సూచించారు.సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్యం,వ్యక్తిగత పరిశుభ్రతపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ప్రతిరోజూ శుభ్రత పాటించడం, పోషకాహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం మరియు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.బాలికలు చిన్ననాటి నుంచే మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని, మహిళల ఆరోగ్యం కుటుంబ శ్రేయస్సుపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ,వైస్ ప్రిన్సిపాల్ సునీత,హెల్త్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి టి.శిరీష,విద్యార్థినులు పాల్గొన్నారు.


జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడితో బీజేపీ నాయకుల భేటీ



పెద్దపల్లి,సెప్టెంబర్16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోత్ హుస్సేన్ నాయక్‌ను పెద్దపల్లి జిల్లా బీజేపీ నాయకుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం నాయకత్వంలో ప్రతినిధి బృందం ఆయనతో సమావేశమై,జిల్లాలోని గిరిజనుల సంక్షేమం,ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చించింది.ఈ సందర్భంగా గిరిజనుల హక్కుల పరిరక్షణ, మెరుగైన విద్య,ఉపాధి అవకాశాలు,మౌలిక వసతుల కల్పనతో పాటు వివిధ సంక్షేమ పథకాల అమలు తీరును కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకెళ్లారు.గిరిజన గ్రామాలు, ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి గిరిజనుడికి చేరేలా చూడాలని కోరారు.?నాయకులు తెలిపిన సమస్యలపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించారు.గిరిజనుల సమస్యల పరిష్కారానికి,వారి అభ్యున్నతికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పర్శసమయ్య,భూషణ వేణి శ్రీనివాస్ గౌడ్,మోర మనోహర్,రేవేల్లి సందీప్,బండ కరుణాకర్,నూనెటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో గాయత్రి విద్యార్థినికి బంగారు పతకం

పెద్దపల్లి:సెప్టెంబర్16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి,జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థిని వెలుతురు నిహారికను గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026 లో నిహారిక ప్రతిభ చాటడంపై చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.రాబోయే అక్టోబర్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో కూడా నిహారిక స్వర్ణ పతకం సాధించి,విద్యాసంస్థతో పాటు పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడల్లో రాణించేందుకు విద్యార్థినికి విద్యాసంస్థల తరఫున అన్ని విధాలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.



కార్పొరేట్‌కు ధీటుగా సర్కారు చదువులు

– పాఠశాల చైర్‌పర్సన్ సబ్బు రాజకుమారి-సతీష్
– విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ



పెద్దపల్లి:సెప్టెంబర్ 16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు నిలయాలుగా మారాచని పాఠశాల చైర్‌పర్సన్ సబ్బు రాజకుమారి సతీష్ ముదిరాజ్ తెలిపారు.పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో గడిచిన శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా బూట్లు పంపిణీ చేయగా,బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ రాజకుమారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్‌ల సమక్షంలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నూతన ఒరవడులు తెస్తూ విద్యార్థులకు ఉచిత అల్పాహారం వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులు చదువులో విశేష ప్రతిభ కనబరుస్తూ ఊరికి,బడికి మంచి పేరు తెస్తున్నారని ప్రశంసించారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సహకారంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల విద్యను బోధిస్తోందని,తల్లిదండ్రులు అధిక ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ స్కూళ్లకు పంపకుండా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

వెల్గటూర్, సెప్టెంబర్ 16, ప్రజాకలం, ప్రతినిధి : వెల్గటూర్ మండలంలోని కిషన్ రావు పేట స్టేజి వద్ద రాష్ట్ర రహదారి పై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు, బాటసారులు తెలిపిన వివరాలిలా ప్రకారం వెల్గటూర్ మండలంలోని స్థంభంపల్లి గ్రామానికి చెందిన బొల్లం సాయి ద్విచజక్ర వాహనం పై మండలంలోని రాజారాంపల్లి నుంచి వెల్గటూర్ వైపు వస్తున్నాడు. అదే సమయం లో మంచిర్యాల జిల్లా, జెండ వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎట్టం మల్లయ్య కాలి నడకన రహదారి పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాస్తు సాయి ద్విచక్రవాహనం అదుపు తప్పి మల్లయ్యను డీ కొట్టిన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో బొల్లం సాయి, ఎట్టం మల్లయ్యలకు తీవ్ర గాయాలుకాగా అక్కడి స్థానికులు 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పోషణతోనే ఆరోగ్యకర సమాజం!

– చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
– అంగన్వాడి సూపర్వైజర్ చంద్రకళ

సెప్టెంబర్ 16 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్/వర్ధన్నపేట)

ఆరోగ్యకరమైన తరానికి పోషకాహారమే పునాది అని అంగన్వాడి సూపర్వైజర్ చంద్రకళ అన్నారు. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్వైజర్ చంద్రకళ హాజరై మహిళలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సమతుల్య ఆహారం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం ఎంతో కీలకమని తెలిపారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచించారు.పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల ఎదుగుదల, బరువు, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబంలో పోషకాహారంపై అవగాహన పెరిగినప్పుడే ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించగలమని చంద్రకళ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుగుణ, మంజుల, కార్యకర్తలు, ఆయాలు, మహిళలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండి పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రికార్డులు, ల్యాబ్, ఫార్మసీ, వార్డుల పరిశీలన – వైద్య సేవలపై రోగులతో ఆరా



సెప్టెంబర్ 16 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/దుగ్గొండి

వరంగల్ జిల్లా దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్యశారదాదేవి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని రికార్డులు, ల్యాబొరేటరీ, ఫార్మసీ, వార్డు, ఆస్పత్రి పరిసరాలను ఆమె పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరుపై వివరాలు తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆస్పత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు అన్ని సేవా సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా వనితీరును మెరుగుపరచాలని ఆదేశించారు.

మందుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

పీహెచ్‌సీ ఫార్మసీలోని అన్ని మందులకు స్పష్టమైన లేబులింగ్ చేయాలని, సులభంగా గుర్తించేలా క్రమపద్ధతిలో అమర్చాలని కలెక్టర్ సూచించారు. ‘ఈ-ఔషధి’ పోర్టల్ ద్వారా మందుల నిల్వలు, పంపిణీని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

టీకాలు, బయోమెడికల్ వ్యర్థాలపై సూచనలు

వ్యాక్సినేషన్ ప్రక్రియను బ్యాచ్‌ల వారీగా నిర్వహించి, బ్యాచ్ నంబర్లను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనల ప్రకారం కలర్ కోడెడ్ బిన్లను వినియోగించాలని, అవి అందుబాటులో లేని సందర్భంలో రెడ్, బ్లాక్ కలర్ కవర్లను ఉపయోగించాలని ఆదేశించారు.

ల్యాబ్ సేవలు పటిష్టం చేయాలి

సేకరించిన ల్యాబ్ శాంపిళ్లు, టెస్టులను క్రమం తప్పకుండా టీ-హబ్‌కు పంపించాలని కలెక్టర్ సూచించారు. పీహెచ్‌సీలో 24/7 అందుబాటులో ఉండే సిబ్బంది వివరాలతో పాటు నైట్ డ్యూటీ సిబ్బంది రోస్టర్ చార్ట్‌ను ఆస్పత్రి బయట స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు, నిర్వహణ ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజారెడ్డి పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ యూత్ విఘ్నేశ్వరుడికి వైభవంగా అగ్ని హోమం

– ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష
– సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థన
– భారీగా తరలివచ్చిన భక్తులు.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



సెప్టెంబర్ 16 ప్రజాకలం ప్రతినిది: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుడి అగ్ని హోమాన్ని భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన హోమ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ అగ్ని హోమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వేదపండితులు కలకోట రాంబాబు పూజ కార్యక్రమాలని నిర్వహించి మంత్రోచ్ఛారణలు, హోమాగ్ని పూజా కార్యక్రమాలతో మండపం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు

అగ్ని హోమ నిర్వాహకులు గుజ్జ వీరాగవరావు -పద్మ,గడ్డం సంతోష్--మమత దంపతులు మాట్లాడుతూ.. సమాజంలో ప్రజల కష్టాలు తొలగి ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ వినాయకుడికి అగ్ని హోమం నిర్వహించినట్లు తెలిపారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలకు ధనసంపదలు కలగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

ప్రత్యేక పూజల్లో ప్రముఖులు

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ-వరదరాజేశ్వర్‌రావు దంపతులు వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ,ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే 3వ వార్డు కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు-పద్మ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అగ్ని హోమ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోమంలో పూజా ద్రవ్యాలు సమర్పిస్తూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొందారు.ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు, హోమ నిర్వాహకులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

హిందీ భాషపై పట్టు సాధించాలి

– ఆచార్య షేక్ కలందర్ భాష, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా కలం): విద్యార్థులు ప్రాంతీయ భాషలతో పాటు హిందీ భాషపై కూడా పట్టు సాధించి జాతీయ స్థాయిలో రాణించాలని మహారాణి అదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాష సూచించారు. గద్వాలలోని మహారాణి అదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం, జూనియర్ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాష అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య షేక్ కలందర్ భాష మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు హిందీ భాష ఎంతో దోహదపడుతుందని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆలోచనలను అనుసంధానించే వారధిగా హిందీ భాష నిలుస్తోందని పేర్కొన్నారు. సాంకేతిక రంగంతో పాటు రోజువారీ జీవితంలోనూ హిందీ వినియోగం పెరుగుతోందని తెలిపారు. విద్యార్థులు హిందీపై అవగాహన పెంచుకుని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

జోగులాంబ గద్వాల జిల్లా స్థాయిలో నిర్వహించిన హిందీ దివస్ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, కవితా పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ అధ్యాపకులు మహమ్మద్ రఫీ, రవి, మల్లికార్జున్, ఫర్జానా బేగం, వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వచ్చేది మళ్లీ కాంగ్రెస్సే

హైదరాబాద్, సెప్టెంబర్ 16 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమన్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయనిస్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు సభ నుంచి నస్సెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు.

సభావతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.

అధునిక సాగుతో రైతులకు అదనపు ఆదాయం

– పందిళ్లు యంత్రాలపై భారీగా రాయితీలు
– జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్



పెద్దపల్లి:సెప్టెంబర్16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ నీటితో అధిక లాభాలు ఇచ్చే కూరగాయల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ కోరారు.బుధవారం మండలంలోని వివిధ కూరగాయల సాగు క్షేత్రాలను సందర్శించిన ఆయన,పూడారి చంద్రశేఖర్ అనే రైతు సాగు చేస్తున్న గ్రాఫ్టెడ్ టమాటా,వంకాయ పంటలతో పాటు వెదురు కర్రల ఆధారంతో సాగు చేస్తున్న కాకర తోటను పరిశీలించి,ఆధునిక పద్ధతుల ద్వారా స్థానిక మార్కెట్‌లో మంచి ధర లభిస్తూ మెరుగైన రాబడి వస్తోందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యాన శాఖ ద్వారా వెదురు-ఆధార కర్రల ఏర్పాటుకు హెక్టారుకు రూ. 10వేలు,శాశ్వత పందిళ్లకు రూ. 1 లక్ష,మల్చింగ్ షీట్లకు రూ. 20వేల రాయితీతో పాటు టమాటా, మిరప,వంకాయ,క్యాబేజీ,కాలీఫ్లవర్,క్యాప్సికమ్ నాణ్యమైన నాట్లను ఉచితంగా అందిస్తున్నామని,అలాగే మినీ ట్రాక్టర్లు,పవర్ స్ప్రేయర్ల వంటి వ్యవసాయ యంత్రాలపై 50 శాతం రాయితీ ఇస్తున్నామని వివరించారు.ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొంటూ నీటి వనరులను పొదుపుగా వాడుకుంటూ ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారులు బి.రాము,బి.మహేష్, స్థానిక రైతులు రమేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా పౌల్ట్రీ యూనియన్ అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి

అత్యధిక మెజారిటీతో ఘన విజయం

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 16 (ప్రజాకలం):

జగిత్యాల జిల్లా పౌల్ట్రీ యూని యన్ ఎన్నికలు బుధవారం మెట్‌పల్లిలో ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో వూడుకారవు నవీన్ రెడ్డి అత్యధిక మెజారిటీతోవిజయం సాధించి జగిత్యాల జిల్లా పౌల్ట్రీ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జిల్లాలోని పౌల్ట్రీ రంగానికి చెందిన ప్రతినిధులు, సభ్యులు ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. పోటీలో నవీన్ రెడ్డికి సభ్యుల నుంచి విశేష మద్దతు లభించడంతో ఆయన ఘన విజయం సాధించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన నవీన్ రెడ్డికి పౌల్ట్రీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు, సభ్యులు, అభిమానులు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పౌల్ట్రీ రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను యూనియన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని నవీన్ రెడ్డి తెలిపారు.పౌల్ట్రీ రంగం అభివృద్ధికి సభ్యులందరినీ కలుపుకుని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.నవీన్ రెడ్డి ఎన్నికతో జిల్లా పౌల్ట్రీ యూనియన్‌లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా మెట్‌పల్లిలో ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.



వినాయకుడిని దర్శించుకున్న బాసు హనుమంతు నాయుడు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా కలం): గద్వాల మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు నల్లకుంట కాలనీలో గజానన మహోత్సవం సందర్భంగా పులిపాటి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం పూజారి బాసు శ్యామల హనుమంతు నాయుడిని శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. అంతకుముందు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ పూల బొకే అందజేసి ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బాసు శ్యామల హనుమంతు నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని కోరారు. మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. వచ్చే ఏడాది ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచించారు. గద్వాల పట్టణం, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని గణనాథుడిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి, చక్రిధర్ రెడ్డి, బీచుపల్లి, డి.శేఖర్ నాయుడు, తిరుమలేష్, పూడూరు రఘు నాయుడు, డ్యామ్ శ్రీను, గంగాధర్, రాము, అరవింద్, నరసింహులు, గోవింద్, వీరేష్, భాస్కర్, మహేందర్, నరేష్, హరికృష్ణతో పాటు పార్టీ నాయకులు, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానలో సిబ్బంది కొరత

– ఏఎన్ఎం విధులకు సక్రమంగా రావడం లేదని ఆరోపణ..
– వ్యాక్సిన్లు అందక ప్రజల అవస్థలు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలోని పల్లె దవాఖానలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధులు నిర్వహించాల్సిన ఏఎన్ఎం నాగమణి సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని వారు ఆరోపిస్తున్నారు. దవాఖానలో ఆశా కార్యకర్తలు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని, దీంతో వైద్య సేవల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు, ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. అలాగే పల్లె దవాఖానలో వ్యాక్సిన్లు అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. నెలలో కనీసం ఒక్కరోజు మాత్రమే వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నారని, అవసరమైన సమయంలో వ్యాక్సిన్లు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించాల్సిన పల్లె దవాఖానలో సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దవాఖానను పరిశీలించి, ఏఎన్ఎం విధులపై విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మాజీ కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ

– జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావ్

మరిపెడ ప్రతినిధి ప్రజాకలం న్యూస్ సెప్టెంబర్ 16

మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ వార్డు లోక్యతండ కి చెందిన మాజీ కౌన్సిలర్ పానుగోత్ వెంకన్న వాళ్ల నాన్న పానుగోత్ లక్ పతి అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బుడిబుడి నవీన్ రావు వెంటనే లొక్యతండ లో ఉన్నటువంటి వారి గృహానికి చేరుకొని ఆయన భౌతికయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారి వెంట మాజీ ఎంపీపీ గూగులోత్ వెంకన్న మాజీ ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న గ గుగులోత్ రాంబాబు 5వ వార్డు కౌన్సిలర్ బోడ భాస్కర్, వెంకటేశ్వర్లు, పేపర్ శ్రీను, రెడ్డి, భద్రయ్య, సత్యం, రామ్ లాల్, మక్షుదు, రెడ్డి, వస్తం, కిషన్, రామకోటి, రామదాసు, నరేష్, సునీల్, లాలియా, తదితరులు పాల్గొన్నారు



దశదినకర్మకు హాజరైన మరిపెడ మండల జర్నలిస్టులు



మరిపెడ ప్రతినిధి ప్రజా కలం న్యూస్ సెప్టెంబర్ 16 మరిపెడ మండల కేంద్రంలో సీనియర్ జర్నలిస్టు గోవర్ధన్ తల్లి ఇటీవల మృతి చెందడంతో వారు నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికి మరిపెడ మండలానికి చెందిన తోటి జర్నలిస్టులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గంధసిరి రవి వెంకటేశ్వర్లు మూడు శ్రీ కుమార్ సతీష్ ప్రవీణ్ మూడు విజయ్ దేవరశెట్టి శ్రీశైలం బోడ శ్రీను ప్రవీణ్ ఉమేష్ పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం చెరువుల పరిశీలన

– అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 16:

దేవరకద్ర మున్సిపాలిటీలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం గుర్తించిన చెరువులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం పరిశీలించారు. నిమజ్జనానికి సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, భద్రతా చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ కమిషనర్, ఎం.పి.డి.ఓ, మున్సిపల్ చైర్మన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఖజానా చెరువులో మొసలి సంచారం..?

స్విమ్మింగ్ చేసే యువకుల్లో భయాందోళన – వినాయక నిమజ్జనంపై భక్తుల్లో ఆందోళన



నిర్మల్, సెప్టెంబర్ 16, (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) పట్టణంలోని వెంకటాద్రిపేట ఖజానా చెరువులో మొసలి సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతుండటంతో సమీపంలోని వినాయక సాగర్ చెరువు పరిసర ప్రజల్లో ఆందోళన నెలకొంది. వెంకటాద్రిపేట చెరువుకు కొద్దిదూరంలోనే వినాయక సాగర్ ఉండటంతో మొసలి అటువైపు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు భయపడుతున్నారు.

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని..

వినాయక సాగర్ చుట్టుపక్కల కాలనీలకు చెందిన పలువురు యువకులు ప్రతిరోజూ ఉదయం చెరువులో స్విమ్మింగ్ చేస్తుంటారు. మొసలి సంచారం గురించి తెలియడంతో వారు భయాందోళనకు గురవుతున్నారు. అయినప్పటికీ కొందరు యువకులు స్విమ్మింగ్ చేస్తున్నారని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చెరువులోకి దిగాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు.

నిమజ్జనానికి భక్తుల భయం..

వినాయక సాగర్‌లోనే వినాయక విగ్రహాల నిమజ్జనం నిర్వహిస్తారు. సమీప చెరువులో మొసలి కనిపించిందన్న సమాచారంతో నిమజ్జనానికి వచ్చే భక్తుల్లోనూ భయాందోళన నెలకొంది. పెద్ద సంఖ్యలో భక్తులు, యువత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి

మొసలిని గుర్తించి సురక్షితంగా పట్టుకుని, వినాయక సాగర్ సహా పరిసర చెరువుల్లో ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వినాయక నిమజ్జనం సమీపిస్తున్నందున అధికారులు వెంటనే స్పందించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గణేష్ ఉత్సవాలను శోభాయమానంగా నిర్వహించాలి

– జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



నిర్మల్ సెప్టెంబర్ 16 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

నిర్మల్ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను శోభాయమానంగా, ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను సోదరభావంతో, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, రూట్ మ్యాప్, నిమజ్జన ఏర్పాట్లు, బందోబస్తు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే లేదా వివాదాస్పద పోస్టులు, వదంతులు ప్రచారం చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు.

సోదరభావం, పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలను శోభాయమానంగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కోరారు. ప్రజల సహకారంతో ఉత్సవాలు, శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, సమ్మయ్య, ప్రవీణ్, మల్లేష్, ఆర్ఐ రామ్‌నిరంజన్, ఎస్ఐలు లింబాద్రి, శ్రీకాంత్, రవీందర్, గోపీ, గణేష్, అశోక్, అజయ్, నర్సయ్య, సాయి సిద్ధార్థ, గఫార్, ఆర్ఎస్ఐలు రవి, సాయి కృష్ణ, రాజశేఖర్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భూ రీ-సర్వేకు క్షేత్రస్థాయి భూమే ప్రమాణికం

– జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రీ-సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి
- రైతుల సమక్షంలో పారదర్శకంగా సర్వే నిర్వహించి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి
- రీ-సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలి.



పాలేరు సెప్టెంబర్ 16(ప్రజా కలం న్యూస్)

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వేకు క్షేత్రస్థాయిలో ఉన్న భూమే ప్రామాణికమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వే విధానం, ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి భూ రీ-సర్వే ఉద్దేశ్యం, చేపడుతున్న ప్రక్రియపై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలు, అనుమానాలను అడిగి తెలుసుకుని, వాటిని నివృత్తి చేశారు.సర్వే ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే ప్రతి అంశాన్ని పరిశీలించి నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ భూమి ఉండి పట్టాదారు పాస్‌బుక్‌లు లేని వారు, పట్టాదారు పాస్‌బుక్‌లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయి వివరాలకు రికార్డుల్లోని వివరాలకు పొంతన లేని వారు, అలాగే రికార్డుల్లో భూమి వివరాలు నమోదు కాని సందర్భాలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు.లిఖా రీ-సర్వేలో ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎవరు భూమిని సాగు చేస్తున్నారు, వారి పేరుపై ఎంత విస్తీర్ణం నమోదై ఉంది, పట్టాదారు పాస్‌బుక్ ఉందా లేదా, రికార్డుల్లో నమోదైన వివరాలు క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోతున్నాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించాలని అన్నారు.

పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణం మధ్య తేడా ఉందా లేదా అనే విషయాన్ని చుట్టుపక్కల రైతుల సమక్షంలో కొలతలు నిర్వహించి నిర్ధారించాలని సూచించారు. లిఅవసరమైన సందర్భాల్లో పంచనామా నిర్వహించి వివరాలను నమోదు చేయాలని, విస్తీర్ణంలో ఎక్కువ లేదా తక్కువ ఉన్నట్లయితే అందుకు గల కారణాలను పూర్తిగా పరిశీలించి, సంబంధిత భూ యజమానికి వివరాలను తెలియజేసి, నిబంధనల ప్రకారం వారి సమ్మతిని నమోదు చేయాలని అన్నారు. ప్రతి భూ రీ-సర్వే సమయంలో సంబంధిత రైతుల వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్‌లు, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలను పరిశీలించి అవసరమైన వివరాలను సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా రూపొందించడం, ఆధార్, మొబైల్ నంబర్ వంటి వివరాలను నమోదు చేయడం వంటి ప్రక్రియలను తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, పట్టాదారు వివరాలను పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు కూడా రీ-సర్వేలో తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.లిరికార్డుల్లో ఉన్న వివరాలకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు మధ్య ఉన్న విస్తీర్ణ తేడాలను సాంకేతికంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. మ్యాప్‌లు, సర్వే నంబర్లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భవిష్యత్‌లో భూ వివాదాలకు అవకాశం లేకుండా పక్కా రికార్డులను రూపొందించాలని అన్నారు. ఆధునిక రోవర్, ట్యాబ్ తదితర సర్వే పరికరాలను సమర్థవంతంగా వినియోగించి ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా పరిశీలించాలని తెలిపారు. అర్హులైన భూ యజమానులు, సాగుదారులకు భూ హక్కులపై స్పష్టత కల్పించే విధంగా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేసి, అర్హులకు పట్టాదారు పాస్‌బుక్‌లు అందేలా రికార్డులను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. రీ-సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి సంబంధిత పత్రాలను అధికారులకు అందజేస్తూ పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న తోటి డ్రైవర్లు

– మరణించిన డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



మరిపెడ ప్రతినిధి ప్రజాకలం న్యూస్ సెప్టెంబర్ 16

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తమ తోటి డ్రైవర్ సురేష్ కుటుంబానికి 21500 ల రూ. ఆర్థిక సహాయం అందించి తోటి డ్రైవర్లు మానవత్వాన్ని చాటుకున్నారు. డ్రైవర్ మృతి చెందడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న తోటి డ్రైవర్లు తమ వంతుగా విరాళాలు సేకరించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ.. డ్రైవర్ కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించామని తెలిపారు. కష్టకాలంలో కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా తోడుగా ఉంటామని పేర్కొన్నారు. డ్రైవర్ల ఐక్యత, పరస్పర సహకారం అభినందనీయమని పలువురు అన్నారు ఈకార్యక్రమంలో డ్రైవర్లు, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని డ్రైవర్లు తెలిపారు.

గద్వాలలో కబడ్డీకి జోష్.. సెలక్షన్స్‌కు పోటెత్తిన క్రీడాకారులు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 16 (ప్రజా కలం):

జోగులాంబ గద్వాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గద్వాల ఇండోర్ స్టేడియంలో జూనియర్ బాలుర, సబ్‌జూనియర్ బాలికల కబడ్డీ సెలక్షన్స్ ఉత్సాహంగా నిర్వహించారు. జూనియర్ బాలుర విభాగంలో సుమారు 90 మంది, సబ్‌జూనియర్ బాలికల విభాగంలో సుమారు 80 మంది క్రీడాకారులు సెలక్షన్స్‌లో పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా జూనియర్ బాలుర విభాగంలో 20 మందిని, సబ్‌జూనియర్ బాలికల విభాగంలో 16 మందిని క్యాంప్‌కు ఎంపిక చేశారు. డీకే. స్నిగ్ధ రెడ్డి ఆధ్వర్యంలో సెలక్షన్స్‌కు హాజరైన క్రీడాకారులకు భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కబడ్డీలో ప్రతిభ చాటి జోగులాంబ గద్వాల జిల్లా పేరును ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ కబడ్డీ నర్సింహా, అధికారులు, పీడీలు, పీఈటీలు, సీనియర్ క్రీడాకారులు, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భోసి 'కర్ర వినాయకుడి' సన్నిధిలో భక్తుల జాతర

- కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం!



తానూర్, సెప్టెంబర్ 15 (ప్రజా కలం):

మండలంలోని భోసి గ్రామంలో వెలసిన శ్రీ వరసిద్ధ కర్ర వినాయకుని దర్శనానికి భక్తజనం పోటెత్తింది, బుధవారం పవిత్ర దినం కావడంతో వివిధ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో మురిసిపోయాయి,స్వామివారి దర్శనం కోసం ఉదయం నుంచే భక్తులు క్యూలైన్లలో ఓపికగా నిలబడి, ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. 'జై గణేశా' నామస్మరణతో భోసి గ్రామం ప్రతిధ్వనించింది.ప్రత్యేక ఆకర్షణగా నిత్య అన్నదానం: వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ముందస్తు ఏర్పాట్లు చేశారు, స్వామివారి దర్శనానంతరం భక్తులందరికీ నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మహాప్రసాదాన్ని పంపిణీ చేశారు, ఊహించని రీతిలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర వీధులన్నీ జనసందోహంతో కిటకిటలాడాయి. భక్తులందరికీ సౌకర్యవంతంగా దర్శనం అయ్యేలా కమిటీ ప్రతినిధులు, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో శాంతియుత

వాతావరణంలో జరుపుకోవాలి

ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 16 (ప్రజా కలం): జిల్లా కేంద్రంలోని ఓల్డ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో గణపతి పూజా కార్యక్రమాన్ని పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణపతి విగ్రహానికి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్, ఐపీఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్వయంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సర్పంచుల పెండింగ్ బిల్లులు
వెంటనే విడుదల చేయాలి

- గ్రామ పంచాయతీల నిధులను ఫ్రీజ్ చేయకుండా వినియోగానికి అవకాశం కల్పించాలి
- సర్పంచులకు గౌరవ వేతనం పెంచాలి: మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 16:

హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ సర్పంచుల సంఘం JAC-2026 ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచుల సమావేశానికి మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వి శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ..... గ్రామంలోని అన్ని శాఖలను సమన్వయం చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత సర్పంచ్‌పై ఉంటుందని అన్నారు. విద్యుత్ సమస్య, రైతుబంధు, సాగునీరు, తాగునీరు, పాఠశాలల్లో సౌకర్యాలు వంటి ఏ సమస్య వచ్చినా ప్రజలు ముందుగా సర్పంచ్‌నే ఆశ్రయిస్తారని తెలిపారు. రాష్ట్రానికి సచివాలయం ఎలాగో గ్రామానికి గ్రామ సచివాలయం అలాంటిదేనని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో ప్రజలు నివసించే పరిస్థితులను మెరుగుపరిచేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ప్రకృతి వనాలు, పార్కులు, డ్రైనేజీలు, బాత్‌రూమ్‌లు, ఇంటింటికీ నల్లా నీరు వంటి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకు రాష్ట్ర ప్రభుత్వ వాటాను జోడించి గ్రామ పంచాయతీలకు నిధులు అందించామని, సర్పంచులకు గ్రామ అభివృద్ధి, పరిపాలనపై శిక్షణ కూడా కల్పించామని చెప్పారు. సర్పంచ్ ఏ పార్టీకి చెందినవారనే తేడా లేకుండా గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన పరిస్థితి గతంలో ఉండేదని అన్నారు.సర్పంచుల పోరాటం కారణంగా కొంతమేర పెండింగ్ బిల్లులు విడుదలయ్యాయని, అయితే ఇంకా పెండింగ్‌లో ఉన్న బిల్లులు, గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను పూర్తిగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జనాభాలో 60-70 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నందున గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను సమానంగా గ్రామ పంచాయతీలకు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల ఖాతాల్లో నిధులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజ్ చేస్తుందన్నారు.

90 రోజుల పాలనలో సర్పంచులు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, పాలిటెక్నిక్ విద్యార్థులు, ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, గీత కార్మికులు, చేతివృత్తిదారులు అన్నివర్గాల వారు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు కూడా మొదలయ్యాయని అన్నారు.కాళేశ్వరం నీటిని వదిలిపెట్టడంతో ఆంధ్రప్రదేశ్ వాటినివినియోగించుకుంటోందని, కృష్ణా, తుంగభద్ర నదుల నీటిని వెలిగొండ,పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులకు నీటిని తరలిస్తున్నారని, ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ సుమారు 70 టీఎంసీల నీటిని వినియోగించుకుంటే తెలంగాణకు సుమారు 7 టీఎంసీలే వచ్చాయన్నారు. సర్పంచుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు, నిధులు విడుదల చేయాలని, గ్రామ పంచాయతీల నిధులపై ఆంక్షలు తొలగించాలని డిమాండ్ చేశారు. సర్పంచుల గౌరవ వేతనం పెంచాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణను రూపొందించి, సమస్యల సాధన కోసం ఉద్యమాన్ని చేపడతామని వి శ్రీనివాస్ గౌడ్ గారు అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ సర్పంచ్ ల సంఘం జేఏసీ 2026 వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కూరె వెంకటేష్, కార్యదర్శి గురుదాస్, విక్రమ్, జూకంటి అనిల్, సుభాస్, విద్ది మోహన్ రావు, నవీన్, నిరంజన్ రెడ్డి, ఎర్ర రమేష్, శాతరాజు సనత్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి మైనారిటీ సోదరుల ఘన సన్మానం



తానూర్, సెప్టెంబర్ 16(ప్రజా కలం): మండలంలోని ఝరి (బి) గ్రామానికి చెందిన మైనారిటీ సోదరులు బుధవారం మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు,గ్రామంలోని మసీదు కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా రూ. 2 లక్షలు మంజూరు చేయించడమే కాకుండా, ప్రొసీడింగ్ కాపీని అందజేసి పనులు పూర్తయ్యేలా చొరవ చూపినందుకు విఠల్ రెడ్డికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,తన పదవీ కాలంలో మతపరమైన, ప్రజా అవసరాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించి ఎల్లప్పుడూ సహకరించారని కొనియాడారు,ప్రస్తుతం కాంపౌండ్ వాల్ పనులు పూర్తికావడం పట్ల మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు,?ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు, కుబీర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, నాయకులు షేక్ హఫీజ్, ఆరిఫ్, సయ్యద్ హఫీజ్, మొయినుద్దీన్, షేక్ అమీర్ సదర్, షేక్ జబ్బర్, షేక్ హైమద్ శేఖిలి, షేక్ హైమద్, షేక్ రహీమ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల దేవీదాస్, ఆసమ్ మాధవ్, గైక్వాడ్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మాపూర్ జెడ్.పి.హెచ్.ఎస్ లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 16:



ధర్మాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్.పి.హెచ్.ఎస్)లో పారిశుద్ధ్య పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం పరిశీలించారు. పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడ కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ, వారి చదువు, విద్యా పురోగతి తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, ఇతర సౌకర్యాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధుసూదన్ నాయక్ సూచించారు. పాఠశాల పరిసరాల్లో కూడా చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడడంతో పాటు ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాఠశాలలో పరిశుభ్రమైన, సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

కార్మిక వర్గ పోరాటాలపై ప్రభుత్వ నిర్బంధం ఆపాలి

అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 16 (ప్రజాకలం) : కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పోరాటాలపై ప్రభుత్వం నిర్బంధాలు, అక్రమ అరెస్టులకు పాల్పడటం సరికాదని అరెస్టులు, నిర్బంధాలతో కార్మిక ఉద్యమాలను అణచివేయలేరని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో బుధవారం అక్రమ అరెస్టులు నిర్బంధాలను నిరసిస్తూ ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అక్రమ అరెస్టులు ఉండవని సమస్యలను సామరస్య పూర్వక చర్చల ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళనలు చేపడుతున్న వారిని అర్ధరాత్రి అరెస్టులు, నిర్బంధాలతో భయభ్రాంతులకు గురిచేస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధర్నా చౌక్‌ను తొలగించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధర్నా ప్రాంతానికి వెళ్లకుండా కార్మిక సంఘాల నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేస్తోందని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న డిమాండ్లను పరిష్కరించాలని కార్మికులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి ఎందుకు భయం పుడుతోందని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించలేనప్పుడు హామీలు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు. తెలంగాణలో అసమానతలు పెరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సందర్భాల్లో పేర్కొంటున్నారని, అదే సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల తమ సమస్యల పరిస్కారం కోసం ఆందోళనలు చేస్తుంటే వాటిని అణచి వేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.ఉద్యోగుల ధర్నా నేపథ్యంలో ప్రభుత్వం చర్చలు జరపాలని కార్మికుల సంఘాలతో చర్చలు జరపి సమస్యలు పరిస్కరించాలని డిమాండ్ చేశారు.కార్మిక వర్గం పై నిర్భందాలు కొనసాగిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.తక్షణమే అక్రమ అరెస్టులు నిర్భంధాలను నిలిపివేయాలన్నారు.ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కోశాధికారి పొదిలి రామయ్య,జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, శంకర్ నాయక్,సహాయ కార్యదర్శి శివవర్మ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు,కేవీపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ,ప్రధాన కార్యదర్శి కళావతి,అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ వెంకటమ్మ,అంజన్నమ్మ,ఐకెపి వివో ఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు సునీత కార్యదర్శి వెంకట్ స్వామి, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా నాయకులు బాలస్వామి,టౌన్ హమాలీల యూనియన్ అధ్యక్షుడు రాధాకృష్ణ, వెంకటస్వామి,ఆశా యూనియన్ జిల్లా నాయకురాలు శ్రీదేవి లక్ష్మి చెన్నమ్మ,పార్వతి, బాలమణి,సుకన్య,వెంకటేష్, చింతలయ్య,తదితరులు పాల్గొన్నారు

ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అనామిలిస్, మ్యామింగ్ ఓటర్ల జాబితా వేగవంతం చేయాలి
- కుల దృవీకరణ పత్రాలు అవసరమైన వారికి త్వరితగతిన జారీ చేయాలి
- బిఎల్ఓ లు సరైన ప్రణాళికతో విధులు నిర్వహించాలి.

ఖమ్మం సెప్టెంబర్ 16(ప్రజా కలం న్యూస్)

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసుల జారీ, డాక్యుమెంట్స్ అప్లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.బుధవారం స్థానిక బస్ డిపో రోడ్, పాత డిఆర్డీఏ కార్యాలయ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు నిర్వహిస్తున్న విధులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనామిలిస్, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను బిఎల్ఓ లు యాప్ లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రత్యక్షంగా హియరింగ్ కు హాజరైన ఓటర్ల తో ఎదురైన సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీల్లో హియరింగ్ కు హాజరయి బిఎల్వోలకు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్వోలు సరైన ప్రణాళికతో విధులు నిర్వహించాలని, నోటీసులు అందుకున్న వారిలో ఏ, బి, సి కేటగిరీల వారీగా సంబంధిత ఓటర్లతో అవసరమైన డాక్యుమెంట్లను మాత్రమే తీసుకోవాలని, కుల దృవీకరణ పత్రాలు అవసరమైన వారికి మంజూరు చేసేలా ఇప్పటికే రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా తప్పులు లేని, పారదర్శకమైన సమగ్ర ఓటరు జాబితాను రూపొందించాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ను జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.



మ్యాపింగ్ కాని, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసులు జారీ చేశాక, నిర్దేశిత తేదీల్లో హియరింగ్ కు హాజరయ్యేలా చూడాలన్నారు. అవసరమైన వారికి కులదృవీకరణ పత్రాలు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. నోటీసుల జారీ, ఓటర్ల హియరింగ్, ఫారాల స్వీకరణ, అప్‌లోడింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

ఓటర్లు సమర్పించే ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వాటిపై తప్పనిసరిగా సంబంధిత ఓటర్ల సంతకాలు తీసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియను నిర్వహించాలని, విధులు కేటాయించిన సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, బిఎల్ఓ లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

అర్హత ఉన్నప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలి - మండలానికి ఒక సాండ్ బజార్ ఏర్పాటుచేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, సెప్టెంబర్ 16(ప్రజా కలం న్యూస్)

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు, తహసీల్దార్ లు, హౌజింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక పై అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూర్చాలన్నారు. లబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి అని అన్నారు. ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన లబ్ధిదారుల పేర్లను అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి, అర్హతలను ధృవీకరించిన తర్వాతే ఆన్‌లైన్ మోడ్‌లో అప్రూవల్స్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అర్హత కలిగి, స్వంత స్థలం ఉన్నవారికి నేరుగా గెజిటెడ్ అధికారులు పరిశీలించి, ఎంపీడీఓ ద్వారా కలెక్టర్ లాగిన్‌కు పంపిన వెంటనే మంజూరు ఇవ్వబడుతుందన్నారు. అర్హత ఉండి, ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం లేనివారు, గతంలో ఇల్లు మంజూరైనవారు, ఫోర్ వీలర్ ఉన్నవారు, ఆదాయ పన్ను చెల్లింపుదారులు లేదా సాంకేతిక లోపాల వల్ల ఇనెలిజిబుల్ జాబితాలోకి వెళ్లినవారు తదితర విచారణల్లో పొరపాట్లు జరగొద్దన్నారు. గతంలో తప్పుడు సమాచారం లేదా సర్వే లోపాల వల్ల అర్హులైన పేదలు ఎల్ 3 జాబితాలోకి వెళ్లడం జరిగిందని, ఈసారి అటువంటి తప్పిదాలు పునరావృతమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు.నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి 100 శాతం ఆన్‌లైన్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు పూర్తి పట్టుతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఇళ్ల నిర్మాణాలకు కావలసిన ఇసుక అవసరాలను అంచనా వేసి డేటా సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. పంచాయతీకి సమీపంలో ఉన్న ఉచిత ఇసుక లభ్యత స్థలాలను రెవెన్యూ, నీటిపారుదల, ఫారెస్ట్ శాఖల పరిధిలోనివి గుర్తించి వివరాలు అందించాలన్నారు. ఇసుక కొరత ఉన్న మండలాల్లో గోదావరి లేదా ఇతర ప్రధాన వనరుల నుండి ఇసుకను తెచ్చి నిల్వ చేయడానికి ప్రతి మండలానికి ఒక ఇసుక బజార్ స్థలాన్ని గుర్తించాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పై. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, శిక్షణ సహాయ కలెక్టర్ పారస్ కుమార్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, హౌజింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వరసిద్ధుని సన్నిధిలో కళా వైభవం!

- శ్రీ నయనం నృత్య కళ నిలయం ఆధ్వర్యంలో అలరించిన చిన్నారులు
- రాధాకృష్ణులు, శివతాండవ విన్యాసాలతో మైమరిపించిన ఆధ్యాత్మిక వేడుక



తానూర్, సెప్టెంబర్ 15(ప్రజా కలం):

నిర్మల్ జిల్లా, తానూర్ మండలంలోని బోసి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ వరసిద్ధి వినాయకుని ఆలయ ప్రాంగణం భక్తి, కళా వికాసాల సమేళనంతో మారుమోగింది, మంగళవారం సాయంత్రం బైంసాకు చెందిన 'శ్రీ నయనం నృత్య కళ నిలయం' ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి, సంస్థ నిర్వాహకురాలు రంగు సౌమ్య పర్యవేక్షణలో విద్యార్థులు వినాయకునికి నృత్య నీరాజనాలు అర్పించారు.

అలరించిన నృత్య రూపకాలు:
గణపతి స్తుతి, శివతాండవం, భక్తి రంజనితో పాటు రాధాకృష్ణుల శృంగారభరిత నృత్య రూపకాల్లో చిన్నారులు ఒలికించిన అభినయం ప్రేక్షకులను కట్టిపడేసింది.

ఆధ్యాత్మిక పులకింత: చిన్నారుల అద్భుత అడుగులు, భావ ప్రకటన ఆలయానికి విచ్చేసిన భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో తేలియాడేలా చేశాయి.

భక్తికి వంతెన కళ: "దేవాలయాలలో ప్రదర్శనలు ఇవ్వడం చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని, భక్తిభావాన్ని పెంపొందిస్తుంది. కళ ద్వారా భక్తిని చాటడమే మా లక్ష్యం" అని రంగు సౌమ్య పేర్కొన్నారు,కార్యక్రమానంతరం కళాకారులకు, చిన్నారులకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అభినందనలు తెలిపారు,ఇలాంటి సాంస్కృతిక వేడుకలు యువతలో మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంచుతాయని గ్రామస్తులు, ఆలయ ప్రతినిధులు కొనియాడారు,ఈ కార్యక్రమంలో ఉత్సవం, ఆలయ కమిటీ నిర్వాహకులు,భక్తులు, కళాభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

కొయ్యూరు పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

– విద్యార్థులకు యూనిఫాంలు అందజేసిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ




మల్వార్, సెప్టెంబర్ 16 ప్రజాకలం ప్రతినిధి...

మండలంలోని కొయ్యూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం యూనిఫాంలను పంపిణీ చేశారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు, కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పంచగిరి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, సీసీ నాగరాజు, తంగెళ్లి శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

మల్వార్ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

15 మంది ఉపాధ్యాయులకు మండల స్థాయి అవార్డులు



కొయ్యూరు, సెప్టెంబర్ 16 ప్రజాకలం ప్రతినిధి. మల్వార్‌రావు మండలంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా 15 మందిని ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి జి. లక్ష్మణ్ బాబు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం కొయ్యూరు ఎంఆర్‌సీలో నిర్వహించిన సమావేశంలో వివిధ పాఠశాలల నుంచి ఎంపికైన ఉపాధ్యాయుల పేర్లను ప్రకటించారు.ఎంపికైన వారిలో ఎల్. రాజు నాయక్, పి. మానస, సిహెచ్. పూర్ణచందర్, జి. తిరుపతి, బి. రమేష్, కె. రాధిక, ఎం. నర్సయ్య, పి. సత్యనారాయణ, డి. చంద్రశేఖర్, జి. శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్, టి. మహిపాల్, పి. తిరుపతి రెడ్డి, బి. సాంబయ్య, ఎం. రమేష్ ఉన్నారు.అలాగే ఎంపీపీ ఎస్ వెల్మలపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎన్. సురేష్, కె. గంగారాజులకు ప్రత్యేక సన్మానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

జడ్చర్ల ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్. చంద్రశేఖర్




మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 16: జడ్చర్ల ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి. హెచ్. చంద్రశేఖర్ బుధవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను కలెక్టర్ కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సి. హెచ్. చంద్రశేఖర్‌కు అభినందనలు తెలిపారు. విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, జిల్లాలో అక్రమ మద్యం, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు సమర్థవంతంగా కృషి చేయాలని సూచించారు. ఎక్సైజ్ శాఖకు సంబంధించిన నిబంధనలను పటిష్టంగా అమలు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె పేర్కొన్నారు.

దేవరకద్ర పి.హెచ్.సి తనిఖీ

– అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 16:

దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పి.హెచ్.సి) ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పి.హెచ్. సి లోని వివిధ విభాగాలను సందర్శించి, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందిస్తున్న సేవలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో అదనపు కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, మందుల లభ్యత, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను కూడా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పి.హెచ్. సి ఆవరణలో టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రతిపాదిత స్థలం, అక్కడ చేపట్టాల్సిన నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎం.పి.డి.ఓ, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



కోటగిరి రంగారావు 15వ వర్ధంతి సందర్భంగా..

విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఉపాధ్యాయులకు శిక్షణ

టీచింగ్ టు ట్రాన్స్ ఫార్మింగ్ వైపు అడుగులు అనే నినాదంతో

కోటగిరి రంగారావు మెమోరియల్ టీచర్స్ డెవలప్‌మెంట్ సమ్మిట్ 2026

తల్లాడ సెప్టెంబర్ 16, ప్రజా కలం న్యూస్

కెఎస్ఎం విద్యాసంస్థల వ్యవస్థాపకులు కోటగిరి రంగారావు 15వ వర్ధంతి సందర్భంగా ఉపాధ్యాయుల అభివృద్ధి,ఆధునిక విద్యా విధానాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో బాలభారతి విద్యాలయంలో కోటగిరి రంగారావు మెమోరియల్ టీచర్స్ డెవలప్‌మెంట్ సమ్మిట్ 2026 కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో బాలభారతి ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలను ప్రారంభించారు.క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలకు శ్రీకారం చుట్టారు.క్రీడా జ్యోతి వెలిగించడం ద్వారా క్రమశిక్షణ,ఐక్యత, క్రీడాస్ఫూర్తి,పట్టుదల వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.బోధన నుంచి పరిశోధన వైపు 2030 నాటికి బాలల కోసంఉపాధ్యాయులను సిద్ధం చేయడం అనే ప్రధాన అంశంతో నిర్వహించిన ఈ సదస్సులో ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేయడం,ఆధునిక విద్యా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా వినియోగించడం వంటి అంశాలపై శిక్షణ,అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తల్లాడ మండల విద్యాధికారి దామోదర వరప్రసాద్‌ను,ఆ విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్,డైరెక్టర్ కోటగిరి శ్రావణి,ప్రిన్సిపాల్ రామారావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సదస్సులో ఉపాధ్యాయుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైన్స్ ప్రయోగాలు,క్రియేటివిటీ,టిఎల్ఎం తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.ఆధునిక సాంకేతికతను విద్యాబోధనలో సమర్థవంతంగా వినియోగిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించే విధానాలపై వివరించారు. కేఎస్ఎంవిద్యాసంస్థల అభివృద్ధికి కోటగిరి రంగారావుఅందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. ఆయన



ఆశయాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సద్వ్యవహారం పంచుకోవడం, ఆదరించడం,పరివర్తన తీసుకురావడం అనే స్ఫూర్తితో విద్యార్థుల్లో విలువలను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే ఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్,డైరెక్టర్ కోటగిరి శ్రావణి, ప్రముఖ వ్యాపారవేత్త దారా విష్ణు మోహన్ రావు, సీనియర్ జర్నలిస్ట్ దుగ్గిదేవర అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని తాసిల్దార్ కు వినతిపత్రం

– తాడిచెర్ల మానేరు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలింపు

– బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్



మల్వార్, సెప్టెంబర్ 16 ప్రజాకలం ప్రతినిధి...

మండల కేంద్రమైన తాడిచెర్ల శివారు మానేరు ప్రాంతం నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని బీఆర్ఎస్ నాయకులు బుధవారం మండల తహసీల్దార్ కె రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. తాడిచెర్ల శివారు మానేరు నుంచి రాత్రింబవళ్లు డోజర్ల సహాయంతో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తవ్వి తరలిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రంలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక తవ్వకాలు, రవాణాను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.మానేరు నుంచి ఇసుక అక్రమ రవాణా కొనసాగకుండా అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టి అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ ఇసుక రవాణాపై అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాడిచెర్ల గ్రామశాఖ అధ్యక్షుడు అన్నమనేని మధుసూదన్‌రావు, వార్డు సభ్యులు మేనంసంగీత, రాకేష్, కామబాబు, బీఆర్ఎస్ యువ నాయకుడు తిక్క వినయ్, యువజన ప్రధాన కార్యదర్శి నారమల్ల నవీన్, సుంకరి సాయి, బుర్ల రాజు, శేనం నిఖీల్ తదితరులు పాల్గొన్నారు.


టి.జి. ఐపాస్ అనుమతులను నిర్దేశిత

గడువులోగా మంజూరు చేయాలి

– అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 16:

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను టి.జి. ఐపాస్ ద్వారా సంబంధిత శాఖలు నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పారిశ్రామిక ప్రోత్సాహకాలకు సంబంధించిన అనుమతులు, పారిశ్రామిక వాడల్లో పెండింగ్‌లో ఉన్న పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటిపై సంబంధిత శాఖల అధికారులు తీసుకున్న చర్యలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై సమీక్షించారు. పోలేపల్లి సెజ్ పారిశ్రామిక వాడలో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే సెజ్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో కూడా వెంటనే నిర్ణయం తీసుకోవాలని టి.జి.ఐ.ఐ.సి. అధికారులను ఆదేశించారు. టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను వివిధ శాఖలు సమన్వయంతో పరిశీలించి, అనుమతులు, క్లియరెన్స్‌లు, ఇతర ప్రక్రియలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలనలో ఏవైనా లోపాలు లేదా అభ్యంతరాలు ఉంటే వాటిని స్పష్టంగా నమోదు చేసి, దరఖాస్తుదారులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా జిల్లాకు మరిన్ని పెట్టుబడులు వచ్చేలా చూడాలని అదనపు కలెక్టర్ అన్నారు. పరిశ్రమలు ఏర్పాటైతే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రజలకు, ప్రభుత్వానికి అనేక విధాలుగా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.



ఎస్.సి, ఎస్.టి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

ఎస్.సి, ఎస్.టి పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలను విస్తృతంగా ప్రచారం చేసి, అర్హులైన వారికి వాటిపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. కేవలం చిన్న మొత్తాల పెట్టుబడులతో సేవా రంగ యూనిట్లకే పరిమితం కాకుండా, సాధ్యమైన మేరకు తయారీ రంగంలో పెద్ద ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లభించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని, దీర్ఘకాలికంగా ఉపాధి కల్పించే పరిశ్రమలను నెలకొల్పేలా లబ్ధిదారులకు సరైన మార్గదర్శకత్వం అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన యువ పారిశ్రామికవేత్తలకు ప్రాజెక్టు ఎంపిక, పెట్టుబడి, మార్కెట్, బ్యాంకు రుణాలు, సాంకేతిక అంశాలపై అవసరమైన సూచనలు ఇవ్వాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలో 15 మంది ఎస్సీ, 16 మంది ఎస్టీ, మొత్తం 31 మంది లబ్ధిదారులకు వాహనాలకు పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ శ్రీ లక్ష్మి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, టి.జి.ఐ.ఐ.సి. డిప్యూటీ జోనల్ మేనేజర్లు టీ.వి. ప్రసాద్, నాగరాజ్, ఎస్.సి, ఎస్.టి సంక్షేమ అభివృద్ధి శాఖల అధికారులు, విద్యుత్, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి, తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్.టి.యూ.టి ఎస్ 80వ వసంతాల వైభవోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 16: స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్.టి.యూ.టి ఎస్) 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వసంతోత్సవాలను జరుపుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా టి.ఎన్.యూ.టి ఎన్ సంఘ నాయకుల సమక్షంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టి.ఎస్.యూ.టి ఎస్, కేవలం ఉపాధ్యాయ సమస్యలే కాకుండా విద్యా వ్యవస్థ అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని అన్నారు. ఈనెల 27వ తేదీన నాగోల్, హైదరాబాద్ నందు జరిగే సంఘ 80వ వసంత వేడుకలు ఘనంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సి ములు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోపాల్, జిల్లా కార్యదర్శులు క్రాంతి కిషోర్,నాగేంద్ర కుమార్, దాసప్ప, అనంతరెడ్డి, వెంక ట్రాములు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులే

– సెప్టెంబర్ 17ను తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవంగా ప్రకటించి ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. బాలనరసింహ

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 17 ప్రజా కలం (ప్రతినిధి): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులను



ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. బాలనరసింహ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపించినది భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అని అన్నారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన వీరోచిత పోరాటంలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోరాటంలో సుమారు 4,500 మంది ప్రాణత్యాగం చేశారని, దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు ఉద్యమానికి ఉందని పేర్కొన్నారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో సుమారు 10 వేల గ్రామాలు విముక్తి పొందినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, ఆ పోరాటం ద్వారా సాధించిన సామాజిక, భూ సంస్కరణల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవంగా ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు. ప్రభుత్వం ఈ రోజును అధికారికంగా నిర్వహించి తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులు అర్పించాలని కోరారు. పోరాట చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం తెలంగాణ పోరాట స్ఫూర్తి తో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించాలని నాయకులకు పిలుపునిచ్చారు కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో ఘనంగా నాయీ బ్రాహ్మణ దినోత్సవ వేడుకలు

– ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక కార్యక్రమాలు

– ముఖ్యఅతిథిగా జిల్లా ప్రెసిడెంట్ నంద్యాల నరసింహారావు హాజరు



తల్లాడ సెప్టెంబర్ 16, ప్రజా కలం న్యూస్ : తల్లాడ టౌన్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నారాయణపురం గ్రామం నుండి డీజే సాంగ్స్ తో మేళతాళాలతో కోలాట నృత్యాలతో మహిళలు యువకులు ర్యాలీగా బయలుదేరి తల్లాడ టౌన్ పురవీధులన్నీ కలియతిరిగారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన నాయీ బ్రాహ్మణ సోదరులకు సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆ సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు పాల్గొని ఆయన మాట్లాడాతూ నాయీ బ్రాహ్మణుల ఐక్యత, సంక్షేమం,సామాజిక అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, సంప్రదాయ వృత్తిని పరిరక్షించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, అప్పటికే ప్రక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో అన్ని రకాల సంక్షేమాలు జరుగుతున్నాయని, అదే క్రమంలో మన ప్రభుత్వం కూడా చొరవ తీసుకొని మా నాయి బ్రాహ్మణ సంఘాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటారని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా బాధ్యులు మునుగోటి వెంకటేశ్వర్లు, రావులపాటి శ్రీనివాస రావు,తల్లాడ నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు రాచమల్ల అబి,టౌన్ ప్రెసిడెంట్ రాసమల్ల పెద్దబ్బాయి,టౌన్ వైస్ ప్రెసిడెంట్ రాసమల్ల అప్పారావు,ఉప్పెర్ల రామారావు,టౌన్ సెక్రటరీ రాసమల్ల శివ, టౌన్ కోశాధికారి కన్నె దేవర రామకృష్ణతో పాటు,మిడికొండ వెంకటేశ్వర్లు, సోమనపల్లి సుబ్బారావు,మంచి కంటి రామారావు, రాఘవ,నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, సభ్యులు,సోదరులు, మహిళలు యువకులు అధికంగా పాల్గొన్నారు.



సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

- వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కంచి మహేందర్

కూకట్ పల్లి, సెప్టెంబర్ 16, ప్రజా కలం ప్రతినిధి:

సెప్టెంబర్ 17ను అధికారికంగా "తెలంగాణ విమోచన దినోత్సవం"గా నిర్వహించాలని బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మరియు కంచి మహేందర్ లు డిమాండ్ చేస్తూ బీజేపీ తెలంగాణ విమోచన కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్/మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను భావితరాలకు అందించేందుకు బీజేపీ ప్రతిపాదించిన



"తెలంగాణ సప్త సంకల్పాలు"ను అమలు చేయాలని వారు అధికారులను కోరారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించడంతో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారక చిహ్నం ఏర్పాటు, హైదరాబాద్--తెలంగాణ విమోచన మ్యూజియం నిర్మాణం, జిల్లా స్థాయిలో స్మృతి కేంద్రాల ఏర్పాటు, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ విమోచన చరిత్రను చేర్చడం, చారిత్రక ప్రాంతాల్లో స్మారక స్తూపాల నిర్మాణం, తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు వంటి అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు. విమోచన పోరాటంలో అమరవీరుల త్యాగాలను గౌరవిస్తూ వారి చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ విమోచన చరిత్రను శాశ్వతంగా పరిరక్షించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్, బాలానగర్, మూసాపేట, అల్లాపూర్ తదితర ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక చవితి సందర్భంగా పద్మావతి ప్లాజాలో అన్నదానం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16, ప్రజా కలం ప్రతినిధి:

వినాయక నవరాత్రుల లో భాగంగా కూకట్‌పల్లి పద్మావతి ప్లాజాలో 'ప్లాజా కా రాజా' పేరుతో కొలువుదీరిన గణనాథుడి సన్నిధిలో బుధవారం అన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహించారు. పద్మావతి ప్లాజా గ్రౌండ్ ఫ్లోర్‌లో శివకృష్ణ--న్యూ వెంకటేశ్వర మొబైల్స్, రాఘవ--రవిచంద్ర మొబైల్స్, భాస్కర్--భాస్కర్ మొబైల్స్, వెంకట్‌రెడ్డి--ఏ జె మొబైల్స్, ప్రసాద్--ప్రసాద్ మొబైల్ ఫిక్సర్, రాజేష్--బాంబే డైయింగ్ వారి సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానిక ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి - రంగారావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 16, ప్రజా కలం ప్రతినిధి:

వినాయక నవరాత్రుల సందర్భంగా కూకట్ పల్లి ఆటో స్టాండ్ కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర విఘ్నేశ్వరునికి పూజలు



చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలాందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోలుగు హిమగిరి రావు, ఆటో స్టాండ్ నాయకులు ఐలేష్, భీమ్ రాజ్, భాస్కర్, శ్రీనివాస్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఫ్యూచర్ సిటీ కార్యక్రమం విజయవంతం చేయాలి

- మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్

మహేశ్వరం, సెప్టెంబర్ 16,(ప్రజా కలం) : మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలు టీచర్ సిటీలో విలీనం చేయాలని జేఏసీ నాయకుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలు ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని కోరుతూ సెప్టెంబర్ 17న ప్రతి గ్రామం నుంచి భారీ ర్యాలీగా యువత కాంగ్రెస్



పార్టీ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో విచ్చేయాలని మహేశ్వరం మండల్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ తెలిపారు.వివిధ గ్రామాల నుండి సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు మెంబర్లు ముఖ్యంగా గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో రావాలని మల్లేష్ యాదవ్ కోరారు. ఇప్పటికే అన్ని గ్రామాల వట్ల కెఎల్ఆర్ సానుకూలంగా స్పందించడం ఇప్పటివరకు టిఆర్ఎస్ పార్టీ కి చెందిన సర్పంచులు తీర్మానాలు ఇచ్చిన ఇయ్యకపోయినా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలు ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తామని కెఎల్ఆర్ ప్రకటించడంతో మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్) కీ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాల వారోత్సవాలు

అమరవీరులకు నివాళులు అర్పించి సిపిఐ జెండాని ఎగరవేయడం జరిగింది

సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి



శంషాబాద్, సెప్టెంబర్ 16,(ప్రజా కలం)

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శంషాబాద్ మండల కార్యదర్శి నర్ర గిరి ఆధ్వర్యంలో ఈరోజు అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించి సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా రాచమల్ల యాదగిరి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి వారు మాట్లాడుతూ హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో తేదీ 17 న పదకొండు గంటలకు పెద్ద బహిరంగ సభ జరుగును చాకలి ఐలమ్మ సిపిఐ పార్టీలో చురుకుగా పనిచేసి ప్రజల సమస్యల కొరకు రైతుల సమస్యల కొరకు పోరాటం ఎనలేనిదని వారు త్యాగాలు చిరస్మనీయమని అన్నారు. ఐలమ్మ మూడు ఎకరాల భూమిని నిజాం సర్కార్ గుండాలు దేశ ముకులు భూస్వాములుమరియు పెత్తందారులు ఐలమ్మ మూడెకరాల భూమిని పంటను ధ్వంసం చేయడంతో సిపిఐ నాయకులు రవి నారాయణ రెడ్డి బద్దం ఎల్లారెడ్డి ముద్దు మొహిద్దిన్ ను కలిసి ఆమె నమన్యని సీపీఐ నాయకత్వానికి తెలియజేయడంతో సాకలి ఐలమ్మకు అండగా నాయకత్వం ఆనాడు సిపిఐ జెండా పట్టి తుపాకితో నిజాం సర్కారీ తరిమికొట్టటానికి ధైర్యం ఇచ్చిన నాయకులు ఆనాడు ఐలమ్మ అడవిలో ఉండి ఈ గుండా గిరికి వ్యతిరేకంగా పోరాడిన మహా వీరవనిత కొన ఉపిరినింతవరకు సిపిఐ పార్టీకి ప్రజల కొరకు రైతంగం కొరకు రైతంగ సాయుధ పోరాటంలో ముఖ్యపాత్ర వహించిన కమ్యూనిస్టు యోధులకు జోహార్లు అర్పించినారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది 4000 మంది అమరులైన త్యాగం అందుకే భారతదేశంలో సిపిఐ త్యాగం పోరాటాల వల్లనే విలీనమైందని ఏ మాత్రోన్మాదికి పార్టీలకు చెప్పుకునే అర్హత లేదన్నారు. ఒక మహిళ అంతటి పోరాటం చేసి త్యాగం తో కూడిన వీర వనిత జోహార్లు అని మహిళలు ఐలమ్మ లాగా అందరూ ప్రజాస్వామ్యం కొరకు ప్రజల రక్షణ కొరకు మహిళల రక్షణ కొరకు ఐలమ్మ లాగా అందరు పోరాడాలని వారి అడుగుజాడ నడవాలని రాచమల్ల యాదగిరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సిపిఐ పార్టీ మండల నాయకులు గిలకరాజు, శ్రీనివాస్, దండి రవికుమార్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ వన్ జీఓ నిబంధనలకు విరుద్ధంగా

భారీ షెడ్డు నిర్మాణం?

- శంషాబాద్ లో అనుమతులపై అనుమానాలు..
- అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు
- అక్రమ నిర్మాణాలకు అడ్డాగా సాతాంరాయి
-అక్రమ నిర్మాణాలు అధికారులకు కనిపించడం లేదా..



శంషాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజా కలం):

జీహెచ్ఎంసీ పరిధిలోని శంషాబాద్ లో ట్రిబుల్ వన్ (111) జీఓ నిబంధనలకు విరుద్ధంగా భారీ స్థాయిలో షెడ్డు నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సదరు నిర్మాణానికి సంబంధించి సరైన అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా? అనే అంశాలపై స్థానికుల్లో తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణం సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే షెడ్డు యజమాని మాత్రం తనకు అన్ని అనుమతులు ఉన్నాయని చెబుతున్నట్లు సమాచారం. ఆ అనుమతులు ఏ శాఖ నుంచి జారీ అయ్యాయి? భవన నిర్మాణ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? అనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉందని స్థానికులు అంటున్నారు.

ఈ విషయంపై జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని, నిర్మాణ పత్రాలను పరిశీలించి ట్రిబుల్ వన్ జీఓ నిబంధనలు ఉల్లంఘించారా? లేదా? అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అంతేకాకుండా మీడియా పేరును ప్రస్తావిస్తూ షెడ్డు యజమాని చేస్తున్న వ్యాఖ్యలపై కూడా అధికారులు ఆరా తీయాలని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని కోరుతున్నారు.

బాల్య వివాహాలు వద్దు.. బాలల భవిష్యత్తే ముద్దు.

- ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ బండకాడి గణేష్.



సిద్దిపేట జిల్లా ప్రతినిధి: 16 సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి)

జిల్లా కలెక్టర్, డీసీపీవో ఆదేశాల మేరకు బాల్య వివాహాల నిర్మూలన చట్టం--2006పై ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇర్కోడు మోడల్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ బండకాడి గణేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని,బాల్య వివాహాలకు పాల్పడిన వారు,చూసిన వారు, సహకరించిన వారు శిక్షార్హులని తెలిపారు. 18 ఏళ్లలోపు బాలికలకు, 21 ఏళ్లలోపు బాలురకు వివాహాలు చేయడం వల్ల మానసిక,శారీరక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు.తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సామాజిక మాధ్యమాల్లోని అనవసర విషయాలకు ఆకర్షితులు కావొద్దని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1098 చైల్డ్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో స్థిరపడిన తర్వాత వివాహం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయ బృందంతో కలిసి 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్' వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్లు రమేష్,మౌనిక,వీణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అలసత్వం వద్దు

-అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి
-ఎమ్మెల్యే ఆదేశాలు..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 16 (ప్రజా కలం) ప్రతినిధి

తాగునీరు,పారిశుధ్యం,విద్యుత్ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.బుధవారం పటాన్‌చెరులోని శిబిర



కార్యాలయంలో అమీన్‌పూర్, పటాన్‌చెరు పురపాలక సంస్థలు, విద్యుత్,నీటిపారుదల, పట్టణ ప్రణాళిక,పాఠశాలల శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.అమీన్‌పూర్, పటాన్‌చెరు పరిధిలో రూ.345 కోట్లతో నిర్మిస్తున్న పట్టణ ప్రాంత పాఠశాలల పనులను వేగవంతం చేయాలని సూచించారు. కిష్టారెడ్డిపేట,అమీన్‌పూర్, తెల్లాపూర్‌లో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,విద్యుత్ ఉపకేంద్రాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అక్టోబర్ మొదటి వారంలో పోచారం,లకడారం ఉపకేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇస్నాపూర్,ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల, జిన్నారం పరిధిలో రూ.75 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని అవసరమైతే నిషేధిత జాబితాలో చేర్చాలని ఆదేశించారు. నందిగామలో నిర్మించిన వాణిజ్య సముదాయాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి నెలకోసారి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించాలని గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు..

మఖ్దూం భవన్ లో సాయుధ పోరాట అమరవీరుల చిత్రపట ప్రదర్శన

చిత్రపట ఎగ్జిబిషన్ ను తిలకించిన రాష్ట్ర నాయకులు

బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం, చంద్రశేఖర్ రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 16,(ప్రజా కలం)

తెలంగాణ సాయుధ పోరాట వీరుల త్యాగాలను స్మరిస్తూ సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్ లో ఏర్పాటు చేసిన చిత్రపట ఎగ్జిబిషన్ ను రాష్ట్ర నాయకులు తిలకించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం, చంద్రశేఖర్ రెడ్డి, నిరంజన్ తదితర కామ్రేడ్స్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆందోజు రవీంద్రాచారి మాట్లాడుతూ చరిత్ర అంటే పిల్లలు రాసే చాక్ పీస్ కాదు, తుడిపేస్తే పోవడానికి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరుగున పడవు. మా శ్వాసలో ఊపిరి ఉ



న్నంతవరకు వారి జీవిత చరిత్రను మరువకుండా స్మరిస్తూనే ఉంటాం. చరిత్రను రాసింది బూర్జువా పార్టీలు అయితే, చరిత్రను సృష్టించింది ఎర్రజెండా పార్టీ. మరణం లేని ఎర్రజెండా... వెనుతిరగని చరిత్ర కమ్యూనిస్టులది" అని అన్నారు.రేపు అనగా 17 సెప్టెంబర్ ఉదయం 11 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరగనున్న తెలంగాణ సాయుధ పోరాట వీరుల చరిత్ర ముగింపు సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు

- గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో

దళిత ప్రజా సంఘాల నాయకుల ఫిర్యాదు

గజ్వేల్: 16 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

డా. బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ హమారా ప్రసాద్‌పై దళిత ప్రజా సంఘాల నాయకులు గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ దేశ ప్రజలకు హక్కులు కల్పించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని వారు పేర్కొన్నారు.అంబేద్కర్‌ను అవమానించేలా పుస్తకం రాశారంటూ ఆరోపిస్తూ,హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సంబంధిత పుస్తకాన్ని నిషేధించాలని కోరారు.చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాంప్లెక్స్ సంఘం అధ్యక్షుడు మస్కూర్ కిష్టయ్య, గౌరవ అధ్యక్షుడు అటుకూరి రాములు,ఉపాధ్యక్షుడు మన్నె కృష్ణ,కార్యదర్శి పంబల సత్యనారాయణ,మాల సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మ శ్రీనివాస్, మాదిగ సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నాల కుమార్,దళిత ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి,మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నిరుడు స్వామి,అభినవయుగ అంబేద్కర్ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరం శివకుమార్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.





సెప్టెంబరు 17కు అధికారిక గుర్తింపు ఇవ్వాలి

- హైదరాబాద్ విలీన చరిత్రను భావితరాలకు తెలియజేయాలి.

- డా. చెన్నమనేని వికాస్‌రావు.

వేములవాడ, సెప్టెంబరు 16 (ప్రజా కలం ప్రతినిధి):

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించి, ఆ రోజుకు ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని భావితరాలకు తెలియజేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చెన్నమనేని వికాస్‌రావు కోరారు. వేములవాడ పట్టణంలోని కట్టరాజయ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 1947 ఆగస్టు 15న భారత్ స్వాతంత్ర్యం పొందిన సమయంలో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాలేదని తెలిపారు,అనంతరం చోటుచేసుకున్న రాజకీయ, సామాజిక పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. 1948 సెప్టెంబరు 13న భారత ప్రభుత్వం 'ఆపరేషన్ పోలో'ను ప్రారంభించగా, సెప్టెంబరు 17న నిజాం సైన్యం కాల్పుల విరమణకు అంగీకరించడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైనట్లు తెలిపారు. ఈ పరిణామం భారత రాజకీయ ఏకీకరణలో ముఖ్యమైన ఘట్టమని పేర్కొన్నారు. సెప్టెంబరు 17న పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, పట్టణాల్లో చారిత్రక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. హైదరాబాద్ సంస్థానం విలీన ప్రక్రియలో భాగమైన ప్రజా ఉద్యమాలు, వివిధ వర్గాల పాత్ర, సైనిక చర్యలకు సంబంధించిన చారిత్రక అంశాలను భావితరాలకు వివరించాలని సూచించారు. "చరిత్రను మరచిపోకుండా.. వాస్తవాలను భావితరాలకు తెలియజేయాలి. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి" అని డా. వికాస్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, ఉపసర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి వేడుకలు

వేములవాడ, సెప్టెంబరు 16 (ప్రజా కలం ప్రతినిధి) : వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 49వ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రధాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాటికొండ రాంబాబు, ఉత్సవ కమిటీ నాయకులు కమటల విజయ్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసులను ఘనంగా శాలువతో సత్కరించారు. అనంతరం డిఎస్పి భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్న నిర్వాహకులను డీఎస్పీ అభినందించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ఉత్సవ కమిటీ నాయకులు జిల్లా రమేష్, నూకల శ్రీనివాస్,గజవాడ నాగరాజు, కోటగిరి రాజేందర్, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తుమ్మలూర్‌లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు బిగ్ షాక్

- సబితమ్మ సమక్షంలో గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ బీజేపీ నాయకులు

మహేశ్వరం, సెప్టెంబర్ 16, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. తుమ్మలూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కటికల శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి గారు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరికలతో తుమ్మలూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరిందని స్థానిక నాయకులు తెలిపారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేస్తున్న నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతామని, గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని. తుమ్మలూర్ గ్రామంతో తనకు ఎంతో అనుబంధం ఉందని, గ్రామ అభివృద్ధి కోసం గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అవసరమని ఆమె అన్నారు. తుమ్మలూర్‌లో బీఆర్ఎస్ కుటుంబం మరింత విస్తరిస్తుండటం సంతోషంగా ఉందని, కొత్తగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజల మధ్య ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులలో గంట నర్సిరెడ్డి (మాజీ సర్పంచ్), జెనిగే శివకుమార్ (వార్డు సభ్యులు), జెనిగే. మహేష్, మద్ది శ్రీధర్ రెడ్డి (మాజీ వార్డు సభ్యులు), అంజయ్య, పర్వతాలు, మూల శేఖర్ గౌడ్ (మాజీ వార్డు సభ్యులు), ఏనుగుల రాములు (మాజీ వార్డు సభ్యులు), లక్ష్మారెడ్డి, సంపంగి రాజు, జెనిగే ఐలయ్య, ముక్యరి వెంకటేష్, కొండల్, అనుగుల వెంకటేష్, గుమ్మల్ల కరుణాకర్ రెడ్డి, శ్రీశైలం, జెనిగే జగదీష్, శివ యాదయ్య, గునుకుల కృష్ణ, ప్రభాకర్, దేశరత తదితరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలూర్ బీఆర్ఎస్ నాయకులు గంట వెంకట్ రెడ్డి, రాజమోని రాజు, నర్సింహా యాదవ్, అమంగంటి తులసి రెడ్డి, జంగయ్య, శ్రీనివాస్, సుభాష్, జెనిగే శేఖర్, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

- కాంగ్రెస్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత

మల్కాజిగిరి, సెప్టెంబరు 16 (ప్రజా కలం ప్రతినిధి):

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తాము అధికారంలో ఉన్న సమయంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లుతూ, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్, టీపీసీసీ అధికార ప్రతినిధి, మల్కాజిగిరి జిల్లా కోఆర్డినేటర్ కాల్వ సుజాత విమర్శించారు.

బుధవారం మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో . జిల్లా కోఆర్డినేటర్ గా మల్కాజిగిరి కి వచ్చిన సందర్భంగా పలువురు వారిని సత్కరించారు. సమావేశంలో ఆమె మాట్లాడారు పీసీసీ ఆదేశాల మేరకు జిల్లా, మండల, డివిజన్ స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు జిల్లా కోఆర్డినేటర్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న హంగామా, కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మీడియా దృష్టిని ఆకర్షించేందుకు అసెంబ్లీ పరిసరాల్లో చేసిన హంగామాకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు బయటకు రావడంతో వాస్తవాలు ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. వాటిని కృత్రిమ మేధస్సు (ఏఐ) సృష్టించినవిగా పేర్కొంటూ తప్పించుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు.

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ప్రతిపక్షాలు సభలో గందరగోళం సృష్టిస్తూ రాజకీయ డ్రామాలకు పాల్పడుతున్నాయని కాల్వ సుజాత ఆరోపించారు. గతంలో ఇచ్చిన హామీలను విస్మరించిన వారు ఇప్పుడు ప్రజా సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

22ఏ భూముల సమస్యపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సామాన్య ప్రజలకు నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి సభలో వివరాలు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రతిపక్ష సభ్యులు సభకు హాజరుకాకుండా తప్పించుకుంటున్నారని విమర్శించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 62.5 శాతం పూర్తికావడం సానుకూల పరిణామమన్నారు. ఇంకా 20 రోజుల సమయం ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ఇన్‌చార్జి షమీర్ కౌశల్, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, జీడి సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, ప్రవీణ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మంద భాస్కర్ మాదిగ, సుంకు శ్రీనివాస్, పిట్ల నాగరాజు, అరుణ్, ఆశా, లక్ష్మి, పార్థసారథి, నరేష్, వెంకటేష్, కుమార్, ములుగు శీను, సంతోష్ రామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషణకు పెద్దపీట

- పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక పర్యవేక్షణ.

- 'మన అంగన్‌వాడీ.. మన బాధ్యత'తో ముందుకు. - కలెక్టర్ గరిమ అగ్రవాల్.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 16 (ప్రజా కలం ప్రతినిధి) : జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 9 నుంచి అక్టోబరు 8 వరకు నిర్వహించనున్న 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలపై బుధవారం ఐడీఓసీలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ మాసం పోస్టర్‌ను ఆవిష్కరించారు.అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు, బరువును ప్రతి నెలా తప్పనిసరిగా నమోదు చేసి, వివరాలను అంగన్‌వాడీ యాప్‌లో పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సామ్, మామ్, ఎస్‌యూడబ్ల్యూ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు వారి ఇళ్లకు వెళ్లి పోషకాహారం, సంరక్షణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. బాలామృతం, బాలామృతం ప్లస్ అందించాలని తెలిపారు,ఎదుగుదల లోపం, ఇతర ఆరోగ్య సమస్యలున్న పిల్లలను డీఈఐసీ కేంద్రాలకు తరలించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి అదనపు పోషకాహారం అందించడంతోపాటు వైద్యశాఖ సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.'మన అంగన్‌వాడీ.. మన బాధ్యత'లో భాగంగా అన్ని కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు, ఆర్వో వాటర్ తదితర వసతులు కల్పించాలని సూచించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని వేడిగా అందించాలని ఆదేశించారు.ఈ నెల 21న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనేలా చూడాలని తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని, పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలని



ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, డీఏఓ అష్టల్ బేగం, డీసీఎస్ఓ డీఎం గోపాల్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడే మహేశ్వరం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు భారీ ర్యాలీ

-కేఎల్ఆర్ ఆధ్వర్యంలో కమిషనర్ శశాంకకు వినతిపత్రం

మహేశ్వరం, సెప్టెంబర్ 17, (ప్రజా కలం)

మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలనే డిమాండ్‌తో నేడు మహేశ్వరం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి తెలిపారు. మహేశ్వరం మండల కేంద్రం నుంచి ర్యాలీగా ఫ్యూచర్ సిటీకి చేరుకుని కమిషనర్ శశాంకకు (ఎఫ్ సిడిఏ) వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించడంపై రఘుపతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 17న తలపెట్టిన ఫ్యూచర్ సిటీ ముట్టడి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు.నేటి ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, రైతులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వత్తుల రఘుపతి పిలుపునిచ్చారు.



మానేరు తీరంలో నిమజ్జన సన్నాహాలు

- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 16 (ప్రజా కలం ప్రతినిధి) : వినాయక నిమజ్జనోత్సవానికి పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సిరిసిల్లలోని మానేరు తీరంలోని ప్రేమ్‌నగర్, బ్రిడ్జి వద్ద నిమజ్జనానికి చేపడుతున్న ఏర్పాట్లను బుధవారం ఎస్పీ మహేష్ బి. గితేతో కలిసి ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించడంతోపాటు విగ్రహాలను నిమజ్జన ప్రాంతాలకు ప్రశాంతంగా తరలించాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా



సాగేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. నిమజ్జన ప్రాంతంలో అవసరమైన నీటి సౌకర్యం, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య సిబ్బంది, అగ్నిమాపక శాఖ సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, విగ్రహాల నిమజ్జనం కోసం అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిమజ్జనోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, ఆర్డీఓ శ్రీధర్‌బాబు, డీఎస్పీ నాగేంద్రాచారి, నీటిపారుదల శాఖ అధికారి దయాకర్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
16 Sep 2026 - Page 12
కూల్చిన చోటే నిర్మాణం.. మున్సిపాలిటీ నిద్రలో..!
- 5 అంతస్తులకు అనుమతులు ఎవరిచ్చారు?
- సెట్‌బ్యాక్‌పై అధికారులకే తెలియదా?..
- కూల్చివేత తర్వాత మళ్లీ నిర్మాణం ఎలా?..
-కమిషనర్‌కి నాకు తెలియదు ధోరణేనా?..
- అనుమతుల వెనుక అసలు కథేంటి?..
ప్రజా కలం
రెండడ్డు చిన్నవి.. భవనం పెద్దది!

ప్రజాకలం ఎఫెక్ట్..

కదిలిన జిల్లా యంత్రాంగం!

- ప్రజాకలం కథనాలకు కదిలిన జిల్లా యంత్రాంగం
- ఇంద్రేశం మున్సిపాలిటీలో అక్రమాల కలకలం..
- అక్రమ నిర్మాణాలపై ఉపేక్షే లేదు..అడిషనల్ కలెక్టర్ ఫైర్!..
- కూల్చిన చోటే మళ్లీ నిర్మాణం.. టౌన్ ప్లానింగ్‌కు చుక్కెదురు!..
- అడిషనల్ కలెక్టర్ రంగంలోకి.. చర్యలపై ఉత్కంఠ!..





పటాన్‌చెరు, సెప్టెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి)

పటాన్‌చెరు నియోజకవర్గం ఇంద్రేశం పురపాలక సంఘం పరిధిలో నిబంధనలకు తూట్లు పొడుస్తూ యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణం వ్యవహారం జిల్లావ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది! ప్రజా కలం తెలుగు దినపత్రిక వరుసగా అందించిన సంచలన కథనాలు ఎట్టకేలకు జిల్లా యంత్రాంగాన్ని కదిలించాయి. రోడ్డు చిన్నది.. భవనం పెద్దది అంటూ సెప్టెంబర్ 10న వెలువడిన కథనం సంచలనం సృష్టించగా, కూల్చిన చోటే మళ్లీ అక్రమ నిర్మాణం.. మున్సిపాలిటీ నిద్రలో అనే శీర్షికతో సెప్టెంబర్ 16న వచ్చిన కథనం మొత్తం జిల్లా కలెక్టరేట్ వ్యవస్థనే కుదిపేసింది. దీంతో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. పాండు రంగంలోకి దిగారు..

రెండు కథనాలు..

ఒకే సారాంశం.. యంత్రాంగంపై ఒత్తిడి..

వరుసగా వెలువడిన ఈ రెండు కథనాలు ఒకే విషయాన్ని స్పష్టంగా ఎత్తిచూపాయి, ఇరుకైన రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా భారీ భవన నిర్మాణం చేపట్టడం, టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అది నిరాటంకంగా కొనసాగడం. తొలుత కూల్చివేత చేపట్టినట్లు కథనాలు వచ్చినా, అదే స్థలంలో మళ్లీ నిర్మాణం మొదలవడం అనేక అనుమానాలకు తావిచ్చింది. ఈ పరిణామం స్థానికుల్లో తీవ్ర చర్చకు దారితీయడంతో పాటు, మున్సిపల్ పాలనపై ప్రజల్లో అపనమ్మకాన్ని మరింత పెంచింది..

మున్సిపల్ అధికారులపై అగ్గి మీద గుగ్గిలం అయిన అడిషనల్ కలెక్టర్!..

ప్రజా కలం తెలుగు దినపత్రికలో వరుస కథనాలు వెలువడుతున్నా కళ్లు తెరవని ఇంద్రేశం మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై అడిషనల్ కలెక్టర్ జి. పాండు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నిబంధనల ఉల్లంఘన రుజువైతే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ నిర్మాణాల విషయంలో ఎలాంటి రాజీ ధోరణి ఉండబోదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం..

మున్సిపాలిటీకి చుక్కెదురు..

సమాధానం చెప్పాల్సిందే!..

ఇప్పుడు అసలు ప్రశ్న ఇదే, కూల్చివేసిన చోటే మళ్లీ నిర్మాణం ఎలా మొదలైంది? అనుమతులు లేకుండానే పనులు యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు ఇన్నాళ్లూ ఎందుకు కళ్లు మూసుకున్నారు? సెట్‌బ్యాక్ నిబంధనలపై స్పష్టత లేకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి? అనుమతులు ఏ ప్రాతిపదికన మంజూరు చేశారు? కూల్చివేత తర్వాత తిరిగి నిర్మాణం జరుగుతున్నా క్షేత్రస్థాయి సిబ్బంది ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఈ ప్రశ్నలకు ఇంద్రేశం మున్సిపల్ యంత్రాంగం వద్ద సమాధానం లేకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది..

ఇప్పటికైనా కళ్లు తెరుస్తారా..

లేక షరా మామూలేనా?..

ప్రశ్నలు అడిగితే సెక్షన్ అధికారుల వైపు వేలు చూపిస్తూ దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్న మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి తీరు ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నంలో భాగంగానే ఈ దాటవేత ధోరణి అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారి నేరుగా రంగంలోకి దిగిన తర్వాతైనా క్షేత్రస్థాయిలో నిజంగా చర్యలు తీసుకుంటారా, లేక మళ్లీ నిబంధనలను బుట్టదాఖలు చేసి యథాతథంగా వ్యవహారం సాగనిస్తారా అన్నది సర్వత్రా చర్చనీయాంశమైంది..

స్థానికుల్లో పెరుగుతున్న ఆగ్రహం..

ఈ వ్యవహారంపై స్థానికుల్లో కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాలని, ఒక్కరికి మినహాయింపు ఇస్తే మిగతా వారు కూడా అదే బాటలో నడుస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇరుకైన రోడ్డుపై భారీ నిర్మాణం వల్ల భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

వేచి చూడాల్సిందే.!..

కూల్చిన చోటే మళ్లీ నిర్మాణానికి కారకులెవరు? ఎవరి అండదండలతో ఇదంతా సాగుతోంది? అనుమతులు, సెట్‌బ్యాక్, కూల్చివేత వ్యవహారాల నిజాలు మున్సిపాలిటీ బయటపెడుతుందా? అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతాయా? బాధ్యులపై చర్యలు తీసుకుంటారా, లేక మరోసారి ఈ వ్యవహారం మరుగున పడుతుందా? అనే ప్రశ్నలకు సమాధానం కోసం జిల్లా ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ పరిణామాలపై ప్రజా కలం తదుపరి కథనాల్లో మరిన్ని వివరాలు వెల్లడించనుంది..

వినాయక నిమజ్జనంలో విషాదం

ఆరుగురు మృతి..

- నిమజ్జనానికి వెళ్లి ఆరుగురు విద్యార్థుల మృతి..
- పండగవేల పెద్దకంజర్లలో విషాదఛాయలు..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 16 (ప్రజా కలం) ప్రతినిధి

వినాయక నిమజ్జనం వేడుకలు జరుగుతున్న వేళ పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో పెను విషాదం చోటుచేసుకుంది. నిమజ్జనం కోసం నేరేడుచెరువులోకి దిగిన ఆరుగురు విద్యార్థులు ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఒకే ఘటనలో ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతులంతా శిరీష చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన విద్యార్థులుగా గుర్తించారు. మృతుల్లో నర్సింహ రాజు,సుమంత్,గణేష్,ఉదయ్ కిరణ్,శ్యామ్ కుమార్, సిద్దార్థ్ లుగా గుర్తింపు. వినాయక నిమజ్జనం సందర్భంగా సరదాగా,ఉత్సాహంగా వెళ్లిన విద్యార్థులు తిరిగి రాకపోవడంతో కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రికి తరలించారు ఒక్కసారిగా ఆరుగురు విద్యార్థుల ప్రాణాలు కోల్పోవడంతో పెద్దకంజర్ల గ్రామం శోకసంద్రంగా మారింది. ఘటనకు దారితీసిన పరిస్థితులు, ప్రమాదం జరిగిన తీరుపై అధికారులు విచారణ చేపడుతున్నారు..



షహనాజ్ బేగంకు ఉస్మానియా వర్సిటీ డాక్టరేట్


హైదరాబాద్, సెప్టెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి)

సనత్‌నగర్ డీఎన్ఎం కాలనీకి చెందిన షహనాజ్ బేగం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. ఓయూ క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్, ఓయూ ఛాన్సలర్ శివప్రతాప్ శుక్లా అధ్యక్షత వహించగా.. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం చేతుల మీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఫతేనగర్‌కు చెందిన మహ్మద్ హుస్సేన్, ఖాజాబీల దంపతుల కుమార్తె అయిన షహనాజ్ బేగం చిన్ననాటి నుంచే విద్యలో ప్రతిభ కనబరిచారు. గజ్వేల్‌కు చెందిన న్యాయవాది ఖాజా విజారత్ అలీతో వివాహమైన అనంతరం కూడా ఉన్నత విద్యపై దృష్టి సారించారు. భర్త ప్రోత్సాహంతో పరిశోధన కొనసాగించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సెక్యూరిటీ యూసింగ్ హోమోమార్ఫిక్ ఎన్‌క్రిప్షన్ అంశంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. షహనాజ్ బేగం డాక్టరేట్ పొందడంపై కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



తప్పుల పేరిట ఓట్ల తొలగింపు!

- బీఎల్ఓల ఇష్టారాజ్యం.. దశాబ్దాలుగా ఓటు ఉన్నా గల్లంతు
- ఎస్ఐఆర్ దరఖాస్తు ఇచ్చినా తొలగింపు.. కొత్తగా దరఖాస్తు చేసుకోవాలంటూ హుకుం
- మాజీ కౌన్సిలర్ ఓటూ గల్లంతు.. ఒకే ఇంట్లో 10 మందికి నలుగురికే ఓటు
- ఎన్నికల అధికారులకు ఫిర్యాదుల వెల్లువ



ఎల్బీనగర్, సెప్టెంబరు 16 (ప్రజాకలం):

ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓటర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దశాబ్దాలుగా ఓటు హక్కు కలిగి, పలు ఎన్నికల్లో తమ ఓటు వినియోగించుకున్న వారి పేర్లు సైతం జాబితాల నుంచి తొలగించారని పలువురు ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఐఆర్ దరఖాస్తులు అందజేసినప్పటికీ ఓట్లు తొలగించారని, కారణం అడిగితే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని బీఎల్ఓలు సూచిస్తున్నారని వారు చెబుతున్నారు.

ఒకే ఇంట్లో ఆరుగురికి తొలగింపు

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ఓ ఇంట్లో ఒకే ఇంటి నంబరుతో పదిమంది ఓటర్లు కొన్నేళ్లుగా ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని బాధితులు తెలిపారు. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియలో వారిలో నలుగురి ఓట్లను మాత్రమే కొనసాగించి, మిగిలిన ఆరుగురి ఓట్లను తొలగించారని పేర్కొన్నారు. తమ వివరాలతో దరఖాస్తులు అందజేసినా ఓట్లు ఎందుకు తొలగించారో స్పష్టత ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు.

మాజీ కౌన్సిలర్ ఓటు కూడా..

గతంలో ఎల్బీనగర్ మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్‌గా పనిచేసిన భవాని అనిత ఓటు సైతం జాబితాలో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఐదేళ్లపాటు ప్రజాప్రతినిధిగా పనిచేసిన వ్యక్తి ఓటే తొలగించారంటే క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాల పరిశీలన ఏ విధంగా జరుగుతోందో అర్థం చేసుకోవచ్చని పలువురు పేర్కొంటున్నారు.

ఇంటికి రాకుండానే.. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎస్ఐఆర్ దరఖాస్తులు అందించి, వాటిని పూర్తి చేయించి తిరిగి స్వీకరించాల్సి ఉండగా.. పలుచోట్ల ఓటర్లే బీఎల్ఓలు ఏర్పాటు చేసిన కేంద్రాలకు వెళ్లి దరఖాస్తులు అందజేయాల్సి వచ్చిందని ఫిర్యాదులు వస్తున్నాయి. దరఖాస్తులు అందజేసిన అనంతరం వివరాలు పూర్తిగా లేవంటూ నోటీసులు జారీ చేస్తున్నారని, వాటిని తీసుకోవడానికి కూడా ఓటర్లే మళ్లీ బీఎల్ఓల వద్దకు వెళ్లాల్సి వస్తోందని బాధితులు చెబుతున్నారు.

కేంద్రాలకే పరిమితమై..

ప్రతి వార్డులో కేంద్రాలను ఏర్పాటు చేసుకుని బీఎల్ఓలు అక్కడే ఉండిపోవడం వల్ల ఇంటింటి పరిశీలన ప్రక్రియకు విఘాతం కలుగుతోందని ఓటర్లు ఆరోపిస్తున్నారు. దరఖాస్తు తీసుకురావడం, నింపి అందజేయడం, నోటీసులు తీసుకోవడం.. అన్నీ ఓటర్లే చేయాల్సి వస్తోందని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బీఎల్ఓల క్షేత్రస్థాయి బాధ్యతలపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

అధికారులకు ఫిర్యాదులు

తమ ఓట్లు తొలగించారంటూ పలువురు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, ఎన్నికల అధికారి వికాస్ మహతోను ఫోన్ ద్వారా, లిఖితపూర్వకంగా ఆశ్రయిస్తున్నట్లు సమాచారం. ఎస్ఐఆర్ ప్రక్రియలో దరఖాస్తులు అందజేసినప్పటికీ తమ పేర్లు ఓటరు జాబితాలో లేకపోవడంపై వారు ఫిర్యాదులు చేస్తున్నారు.

ఒక్క ఓటూ అన్యాయం కాకూడదు :ఓటరు జాబితా సవరణలో భాగంగా నిజమైన ఓటర్ల పేర్లు పొరపాటున తొలగిపోకుండా అధికారులు మరింత జాగ్రత్తగా పరిశీలించాలని పలువురు కోరుతున్నారు. బీఎల్ఓలకు అవసరమైన శిక్షణ ఇచ్చి, ఇంటింటి స్థాయిలో వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో సాంకేతిక లేదా విధానపరమైన లోపాల వల్ల అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరం: దాసరి శ్రీకాంత్



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 16:

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేడ్కర్‌పై అమర ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను చేపూర్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. దేశ నిర్మాణంలో, సామాజిక న్యాయ సాధనలో అంబేడ్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.బుధవారం ఆర్మూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడిపై ఇలాంటి బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయడం కోట్లాది మంది ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ మహనీయుల గురించి మాట్లాడేటప్పుడు సంయమనం, గౌరవపూర్వక వైఖరిని ప్రదర్శించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా సంబంధిత వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అంబేడ్కర్ ఆశయాలను గౌరవించే ప్రతి ఒక్కరూ ఈ తరహా ధోరణిని వ్యతిరేకించాలని శ్రీకాంత్ పిలుపునిచ్చారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



పద్మనగర్ ఫేజ్-1 తాగునీటి సమస్య పరిష్కరించాలి

జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) పద్మనగర్ ఫేజ్-1 కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోమవారం జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ (ఐఏఎస్)ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... కాలనీలో మంచినీటి సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నూతనంగా ఏర్పాటు చేయాల్సిన పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జలమండలి అధికారిని కోరారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పద్మనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బండారి రవీందర్ నియామకం

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తా...బండారి రవిందర్

మేడిపల్లి సెప్టెంబర్ 16(ప్రజాకలం న్యూస్)

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన ఆర్గనైజింగ్ సెక్రెటరీగా బండారి రవిందర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వైరస్ యాదవ్ చేతుల మీదుగా బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండారి రవిందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కపిసిసి చీప్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజల వక్షాన ప్రజలకోసం పోరాడుతుందని,




తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.పార్టీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు.నాకు ఈ పదవి రావడానికి సహకరించిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,డిసిసి జనరల్ సెక్రెటరీ జలంధర్ రెడ్డి,లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ 10 వ డివిజన్ బండి శ్రీ రాములు,9వ డివిజన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి మేడిపల్లి మండల విద్యాశాఖ ఘన సన్మానం

మేడిపల్లి సెప్టెంబర్ 16(ప్రజాకలం న్యూస్)

అతిచిన్న వయసులోనే రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ప్రాథమిక పాఠశాల చెంగిచెర్ల ఉపాధ్యాయులు సామ భూపాల్ రెడ్డి ని మేడిపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఎస్ జిటి ఉపాధ్యాయుడిగా ఉండి 10వ తరగతి వరకు బోధిస్తూ విద్యార్థుల అభివృద్ధికి,వివిధ స్వచ్ఛంధ సంస్థల సహకారంతో పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తున్న భూపాల్ రెడ్డి సేవలను కొనియాడుతూ పలువురు ప్రశంసించారు.ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక పద్ధతుల ద్వారా బోధన అందిస్తూ,చదువుపట్ల విద్యార్థులను ఆకర్షించేలా బోధన చేస్తున్న నాకు ఈ పురస్కారము రావడం సంతోషంగా ఉందని తెలిపారు.



టైర్ల కంపెనీల విషయంలో ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ జరిపిన జిల్లా అధికారులు

- టైర్ల కంపెనీలకు సరైన పత్రాలు లేవని విచారణలో వెల్లడి?

- విచారణ విషయాన్ని మీడియాకు సమాచారం ఇవ్వని మండల అధికారులు - గోప్యంగా ఉంచడానికి గల కారణమేమిటి?

- గ్రామపంచాయతీలకు రావలసిన లక్షల రూపాయల నష్టం, మండలాధికారుల పాత్ర పై పలు అనుమానాలు? - ఫోన్ చేసిన స్పందించని అధికారులు

బొమ్మలరామారం,
సెప్టెంబర్ 16 (ప్రజా కలం)

మండలంలోని రంగాపురం, పెద్ద పర్వతాపురం,బొమ్మల రామారం గ్రామ ప్రజలకు టైర్ల కంపెనీ నుండి వెలువడుతున్న విషపు దుర్వాసనతో ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు రంగాపురం గ్రామంలోని మూడు టైర్ల కంపెనీల విషయంలో తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని కోరిన విషయం పై బుధవారం రోజున జిల్లా పంచాయతీ సహాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి టైర్ల కంపెనీలను పరిశీలించారు కంపెనీలకు ఉన్న అనుమతులు గ్రామపంచాయతీ నుండి ఎన్ఓసి కాపీలు, ఏప్పుడు మంజూరు చేశారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నుండి ఎలాంటి అనుమతులు ఉన్నాయ్



అనే విషయంపై ఆరా తీశారు గ్రామపంచాయతీ కార్యాలయంలో టైలర్ కంపెనీకి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు అనుమతులు ఎప్పుడు మంజూరు చేశారు అని గ్రామపంచాయతీ కార్యదర్శి ని అడిగి తెలుసుకున్నారు కంపెనీలకు ఉండవలసిన అనుమతులు లేకుండానే టైర్ల కంపెనీలు నడుపుతున్నారు అని సమాచారం. సరైన పత్రాలు లేకుండా కంపెనీలు నడవడంపై మండల అధికారుల పాత్ర పై పలు అనుమానాలు కలుగుతున్నాయి రాజకీయ నాయకుల ప్రోత్బలంతో అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారా అనే సందేహాలు వినిపిస్తున్నాయి గ్రామ పంచాయతీకి వన్నుల రూపంలో రావలసిన డబ్బులను అధికారులు దారి మళ్లించారా ? అనే సందేహాలు కలుగుతున్నాయి కంపెనీలకు సంబంధించిన మూర్తి వివరాలు అధికారులు గోప్యంగా ఉంచడానికి గల కారణాలు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది ఈ విచారణ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్యామల,ఎంపీవో శశికళ,రంగాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి మానస,గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొనగా అధికారులను వివరణ కోసం ఫోన్ చేయగా అధికారులు స్పందించకపోవడం వలు అనుమానాలకు దారితీస్తున్నాయి సరైన అనుమతులు లేని కంపెనీల వివరాలను గోప్యంగా అధికారులు ఉంచడంపై మండల ప్రజాసంఘాల నాయకులు అనహనం వ్యక్తం చేస్తున్నారు అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవం

అంబర్ పేట్ కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.... నిజాం వ్యతిరేక, సాయుధ పోరాటానికి బిజెపికి సంబంధం ఏమిటి...? మహెందర్



అంబర్‌పేట్ సెప్టెంబర్16 (ప్రజాకలం న్యూస్)

నుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని అంబర్ పేట్ వ్యాప్తంగా సిపిఎం నాయకులు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా హైద్రాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారనులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు. సాయుధ పోరాటం తో ఎలాంటి సంబంధం లేని బిజెపి నేతలు, నాయకులు పోస్టల్ వేసుకొని ప్రచారం చేసుకుంటున్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో గాని, స్వతంత్ర పోరాటంలో గాని, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగినా పోరాటంతో గాని ఎలాంటి సంబంధం లేని బీజేపీ మత దృష్టితో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసినందుకు ఆర్ఎస్ఎస్ పై నిషేధం విధించిన, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫోటోలు పెట్టి ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు.నిజాం నిరంకుశ పాలన లో పటేల్,పట్వారి, జమిందార్, జాగిర్దర్ వ్యవస్థకు, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వినునూరు రామచంద్రరెడ్డి, జన్నారం ప్రతాపరెడ్డి మహిళల పట్ల వ్యవహరించిన తీరుకి వ్యతిరేకంగా సాయి రైతాంగం సాయుధ రైతాంగ పోరాటం చేసింది కమ్యూనిస్టు పార్టీ నాయకులు. ఫలితంగా 4000 గ్రామాలకు విముక్తి చేసి 11.లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచింది కమ్యూనిస్టులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు రాములు,సోమయ్య పార్టీ సభ్యులు ఏసు, శ్రీనివాసు, లక్ష్మణ్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

సూరత్ తెలంగాణ వలస ఉద్యమకారులను అధికారికంగా గుర్తించాలి: కేకే కమిటీకి ఐక్య సమితి విజ్ఞప్తి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 16: సూరత్ తెలంగాణ వలస ప్రజల ఐక్య సమితి ఆధ్వర్యంలో మంగళవారం హైద్రాబాద్ వెళ్ళి కెకె కమిటీ ప్రతినిధులను కలశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడేంత వరకు సూరత్‌లో నివసిస్తున్న తెలంగాణకు చెందిన అన్ని వర్గాల కులాల ప్రజలు ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు తెల్పిన విషయం విధితమే. ఐతే సూరత్ తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ఉద్యమకారులతో సమానంగా అధికారికంగా గుర్తించవల్సిందిగా సూరత్ ప్రతినిధుల బృందం కోరారు. అదే విధంగా ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, 25వేల గౌరవ వేతనం, 250గజాల ఇంటి స్థలం తోపాటు నిర్మాణానికి ఆర్థిక సాయం. విద్య, వైద్యం, రవాణా సౌకర్యం కల్పించాలి. కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇచ్చిన విజ్ఞప్తి పత్రంలో పొందుపర్చారు. తమ వినతిని సానుకూలంగా పరిశీలించి, సూరత్ ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా తగిన చర్యలు తీసుకుంటారని ఆశించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం వారికి సానుకూలంగా స్పందించారు. మరుసటి రోజు శోభన్ రెడ్డి, రాములు నాయక్ లు కలశారు. ఈ భేటీలో తెలంగాణ రాజ్య సమర్ధన్ సమితికి చెందిన గొడితాల లక్ష్మీపతి, ఇంజమూరి ఉపేందర్, తెలంగాణ జన విజ్ఞాన ట్రస్టు అనుముల రవిందర్, ఆసబత్తుల శ్రీనివాస్, "ఐక్యసమితి" నాయకులు మచ్చ వీరన్న, బుగులా చారి, కోట వెంకటేష్, సీపీఐ కోట రామస్వామి, కవటం వెంకన్న, గుజరాత్ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు గోనే సోమయ్య, వీరికి తోడుగా ముంబై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎంటిజెఏసి) సమన్వయకర్త రషీద్ దూదేకుల, కట్ల నర్సింహ మూలజీ, మద్దేల సాయిబాబా గౌడ్, మంగలిపెల్లి ధనశేఖర్, గణేష్ గంగపుత్ర పాల్గొనడం విశేషం.

10వ డివిజన్ జనరల్ సెక్రటరీగా యండి.మజర్ నియామకం...

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తా...యండి.మజర్

మేడిపల్లి సెప్టెంబర్ 16(ప్రజాకలం న్యూస్)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరిగా యండి.మజర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో పిర్జాదిగూడ 10వ డివిజన్ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు.నాకు ఈ పదవి రావడానికి సహకరించిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,డిసిసి జనరల్ సెక్రెటరీ జలంధర్ రెడ్డి,లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ 10 వ డివిజన్ బండి శ్రీ రాములు,9వ డివిజన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలి: ఎంటీజేఏసీ డిమాండ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 16:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయనను 'కల్పిత నాయకుడు'గా అభివర్ణిస్తూ పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌పై రాజద్రోహం కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్టు చేయాలని ముంబై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎంటీజేఏసీ) సమన్వయకర్త బట్టు శ్రీధర్ గంగపుత్ర డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పలు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ లాంటి ప్రపంచ మేధావిపై నిందాపూర్వక వ్యాఖ్యలు చేయడం చట్టరీత్యా నేరమని, సదరు పుస్తకాన్ని వెంటనే నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంగుళి మాల, జర్నలిస్ట్ మామిడి రాజు, గాయకులు సామ్రాట్ అశోక్, అడ్వకేట్ మామిడి రాజేశ్వర్, కాన్సిరాం మాల, మల్లురి సునీల్ తదితరులు పాల్గొన్నారు. నేడు ఆర్మూర్‌లో నిరసన ప్రదర్శన హమారా ప్రసాద్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా గురువారం ఉదయం 10:30 గంటలకు ఆర్మూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు మానవ హక్కుల నాయకులు సయ్యద్ అవేజ్ ప్రకటించారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల నాయకులు, కార్యకర్తలు ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి 'ఉత్తమ హెచ్ఎం' అవార్డు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబరు 16: మోర్తాడ్ మండలంలోనే ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా ఎంపికైన పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పల్లెపాటి వేణుగోపాల్ రావు బుధవారం మండల కేంద్రంలో ఘన సన్మానం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ అవార్డు రావడం తన బాధ్యతను మరింత పెంచిందని, ఈ గౌరవం పాఠశాల ప్రగతికి సహకరించిన ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా తనకు ఎంతో అండగా నిలిచిన తోటి ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి, రిటైర్డ్ మరియు బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వీడీసీ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ వసంత, పాఠశాల శ్రేయోభిలాషులు, దాతలు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల ఉమ్మడి సహకారం వల్లే ఈ అవార్డు సాధ్యమైందని వేణుగోపాల్ రావు స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ పాలెం పాఠశాలను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.



హమారా ప్రసాద్‌కు వ్యతిరేకంగా నిరసన
నాచారంలో దిష్టిబొమ్మ దగ్ధం

గజ్వేల్ నియోజకవర్గం:16సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై 'కల్పిత నాయకుడు'



అనే శీర్షికతో పుస్తకం రాశారంటూ హమారా ప్రసాద్‌కు వ్యతిరేకంగా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం నాచారం గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసనకారులు దిష్టిబొమ్మను దగ్ధం చేసి నినాదాలు చేశారు.ఈ నందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ,హమారా ప్రసాద్ వ్యవహారశైలిపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని ఆరోపించారు.ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదని పేర్కొంటూ, ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసన కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వలువురు స్థానికులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

భరత్ నగర్ లో ఆకట్టుకుంటున్న బాల గణపతి
14 వ వార్డ్ లో గరుడ యూత్ ఆధ్వర్యంలో బాల గణపతి ఏర్పాటు

గజ్వేల్:16 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 14వ వార్డు భరత్ నగర్ లో గరుడ యూత్ ఆధ్వర్యంలో బాల గణపతి విగ్రహం ఏర్పాటు చేసి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, చిన్నారులు వైవిధ్యబద్ధంగా మండపాన్ని



ఏర్పాటు చేసి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం స్వామివారికి చిన్నారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ బాలగణపతిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుకుంటూ అలాగే ఇక్కడ స్వామివారి లడ్డు టోకెన్ 25 రూపాయల కు ఒక టోకెన్ ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ బాలగణపతిని దర్శించుకొని లడ్డు టోకెన్ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గరుడ యూత్ సభ్యులు చిన్నారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

11వ వార్డులో ఎస్ఐఆర్ -2026పై వార్డు సభ

గజ్వేల్: 16 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులోని 204వ బూత్ పరిధిలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026)లో భాగంగా బుధవారం




వార్డు సభ నిర్వహించారు. 11వ వార్డు కౌన్సిలర్ కొలిచేలిమి భవాని కర్ణాకర్ సమక్షంలో మున్సిపల్ అధికారులు, బీఎల్ఓలు ఓటరు ఎన్యుమరేషన్ ప్రక్రియను నిర్వహించారు.204వ బూత్ పరిధిలో ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు తీసుకువచ్చిన సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అధికారులు పరిశీలించారు. నోటీసులు అందుకున్న వారి వివరాలను నమోదు చేసి,సమర్పించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన అనంతరం సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ భవాని కర్ణాకర్, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి తదితరులు ఎస్ఐఆర్ నోటీసులు, పత్రాల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు.కార్యక్రమంలో బీఎల్ఓలు,వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అన్నపూర్ణ విశ్వేశ్వర
ఆలయంలో గణపతి నవరాత్రి వేడుకలు
గణపతిని దర్శించుకున్న ఎన్ సి సంతోష్

గజ్వేల్ :16 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుతూ మట్టి గణపతిని ఏర్పాటు చేసి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు ఎన్ సి సంతోష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గణపతి అనుగ్రహం అందరి పై ఉండాలని కోరుకుంటూ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజించడం అభినందనీయమని ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని కోరుకుంటూ, అందరూ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ అధ్యక్షులు జగ్గయ్యగారి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, లయన్ నేతి శ్రీనివాస్, ఆర్యవైశ్య నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా ఇండియన్
హ్యుమానిటేరియన్ అవార్డుతో సత్కరించబడిన
తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ యాజమాన్యం

హైదరాబాద్,
సెప్టెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి)



తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ అధ్యక్షులు, పారిశ్రామికవేత్త, పరోపకారి మరియు కమ్యూనిటీ లీడర్ అయిన శ్రీ చంద్రకాంత్ అగర్వాల్ అలాగే ఐజూ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి రత్నావళి కొత్తపల్లికు వారి దార్శనిక నాయకత్వానికి, పరోపకార నిబద్ధతకు మరియు మానవత్వానికి అందించిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతిష్టాత్మకమైన ఇండియన్ హ్యుమానిటేరియన్ అవార్డును బహుకరించింది.

ఈ అవార్డు ధృవీకరణ పత్రం వైద్య రంగం, స్వచ్ఛంద రక్తదానం, విద్య, రోగుల సంక్షేమం మరియు సమాజ అభివృద్ధికి వారు చేసిన విశేష కృషిని గుర్తించింది.

తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీలో అగర్వాల్ అందించిన నాయకత్వాన్ని ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించింది. జాతీయ స్థాయిలో ప్రచారం చేయడం, కమ్యూనిటీ కార్యక్రమాలు మరియు రోగులకు, వారి కుటుంబాలకు విద్యాపరమైన మద్దతు అందించడంలో ఆయన చేసిన కృషిని ఇది కొనియాడింది. తలసేమియా మరియు సికిల్ సెల్ రుగ్మతలకు సంబంధించి అవగాహన కల్పించడం, నివారణ చర్యలు తీసుకోవడం, రోగి సంరక్షణ మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాలను బలపరచడంలో ఆయన కృషి ఎంతో తోడ్పడింది.

నమాజంలో ఆశను, గౌరవాన్ని, కరుణను మరియు సానుకూల మార్పును తీసుకురావడానికి ఐజూ చేస్తున్న అంకితభావం ఆయన మానవతా సేవకు ప్రతిబింబంగా గుర్తింపు పొందింది.

నమాజానికి అందించిన విశిష్ట మానవతా నాయకత్వం, సామాజిక ప్రభావం మరియు నిస్వార్థ సేవలను గుర్తించి ఈ అవార్డును డాక్టర్ పావని, ఎం.అక్షయ గాయత్రి మరియు చకిలం విశాల్ అధికారికంగా నిర్ణయించినట్లు ఆ సర్టిఫికేట్ పేర్కొంది.

ఈ నత్కారం పారిశ్రామికవేత్తగా, పరోపకారిగా మరియు మానవతావాదిగా అగర్వాల్ సాగిస్తున్న సేవా ప్రయాణానికి మరింత అలంకారంగా నిలిచింది.

నమాజానికి TSCS అందిస్తున్న చిరకాల సేవలను, అలాగే సేవ, నాయకత్వం మరియు పరోపకారాల ద్వారా సానుకూల ప్రభావాన్ని చూపడానికి వారు చేస్తున్న నిబద్ధతను ఈ ఇండియన్ హ్యుమానిటేరియన్ అవార్డు ఘనంగా చాటుతోంది.

హమారా ప్రసాద్ పుస్తకంపై
చర్యలు తీసుకోవాలని డిమాండ్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

ఈమేరకు జగద్గిరిగుట్ట పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పుస్తకంలోని అంశాలు దళిత, బహుజన వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని నంఘం నాయకులు ఆరోపించారు. పుస్తకాన్ని విడుదల చేస్తే ప్రాంతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. పుస్తక విడుదలను నిలిపివేయడంతో పాటు, హమార ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. రాజ్యాంగ నిర్మాతపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సమాజంలో ఉద్రిక్తతలకు దారితీయకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో DHPS రాష్ట్ర అధ్యక్షులు యేసురత్నం, CPI జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, ఎర్ర యాకన్న, డప్పు రామస్వామి, తొండ వెంకట్, ఎర్ర వీరన్న, చర్లపల్లి రాములు, హరినాథ్ రావు, కుమార్, గణేష్, నరేష్, బాబు, నరసింహ, హరినాథ్, కీర్తి, మాపల్లె శంకర్, ప్రమోద్, ప్రవీణ్, విజయ్, సంతోష్, జంబూ, వంశీలు పాల్గొన్నారు.



గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన
భక్తులకు ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లు
జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్ పరిశీలన

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 16 (ప్రజాకలం):

జీడిమెట్ల సర్కిల్ పరిధిలో గణేశ్ నిమజ్జనానికి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. వెన్నలగడ్డ చెరువు, బీరప్పనగర్, హెచ్ఎంటీ ఓపెన్ ల్యాండ్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక బేబీ పాండ్‌లలో నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమాచారం అందించేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. నిమజ్జన ప్రదేశాల్లో భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, బారికేడ్లు, క్రేన్లు తదితర సదుపాయాలు కల్పించారు. బుధవారం సాయంత్రం 6 గంటల వరకు 3 అడుగుల లోపు పరిమాణం కలిగిన 380 గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. అంతకుముందు వరకు మొత్తం 391 విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు పేర్కొన్నారు. నిమజ్జన ఏర్పాట్లను జీడిమెట్ల డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన ఏర్పాట్లలో మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య విభాగం, పోలీసు, విద్యుత్, నీటిపారుదల, ట్రాఫిక్, వాటర్ వర్క్స్, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది సమన్వయంతో సేవలందిస్తున్నారు.

అపార్ట్‌మెంట్ సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ (కుత్బుల్లాపూర్ డివిజన్) పరిధి గాయత్రి నగర్ ఫేస్-3 లో బాలాజీ డివైన్ అపార్ట్‌మెంట్ నివాసులు పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి అక్కడికి వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అపార్ట్‌మెంట్ ఎదురుగా పారిశుద్ధ్య సమస్య, వెనుక భాగంలో పిల్లల ఆట స్థలానికి స్థలం, అపార్ట్‌మెంట్ పక్కన భద్రత కోసం హైమాస్ట్ లైట్, అపార్ట్‌మెంట్ ముందు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని కాలనీ నివాసులు ఆయనను కోరారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పుల్లూరి శ్రీనివాస్ రావు, బోయినిపల్లి సాయికృష్ణ, నవీన్, శ్రవణ్, శ్రీనివాస్, భరత్ కుమార్, దయానంద్ రావు, అభిరామ్, రాజశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎశ్వంత్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రాయవరంలో రైతుల కరెంట్ కష్టాలు
- విద్యుత్ సరఫరా సక్రమంగా చేయాలని రైతుల డిమాండ్

గజ్వేల్ నియోజకవర్గం:16 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)


గజ్వేల్ నియోజకవర్గం రాయవరం గ్రామంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు కరెంట్ వస్తుందో. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు.నాణ్యమైన విద్యుత్ లేక ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ కాలిపోతున్నాయని తెలిపారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ అందించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆరోపించారు.పంటలకు అవసరమైన సమయంలో నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




భారత్ నగర్‌లో వైభవంగా
గణేష్ నవరాత్రి ఉత్సవాలు
- మహా గణపతిని దర్శించుకున్న ఏసీపీ నర్సింహులు, సీఐ రవికుమార్

గజ్వేల్:16సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 14వ వార్డు భారత్ నగర్ కాలనీలో సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మండపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.బుధవారం ఏసీపీ నర్సింహులు,సీఐ రవికుమార్ మండపాన్ని నందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిరి యూత్ అసోసియేషన్ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏసీపీ నర్సింహులు మాట్లాడుతూ,భక్తిశ్రద్ధలతో అద్భుతంగా గణపతి మండపాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, మాజీ కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు ముదిరాజ్,ఆర్యవైశ్య నాయకులు జగ్గయ్యగారి శేఖర్,సిరి యూత్ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





బచ్చన్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థుల
గణేశ్ నిమజ్జన మహోత్సవ వేడుకలు.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

చింతల్ వెంకటేశ్వర నగర్ లోని బచ్చన్ ఒలింపియాడ్ పాఠశాలలో వినాయక చవితిని పురస్కరించుకుని పాఠశాల చైర్మన్ టి వి ఆర్ కోటిరెడ్డి మరియు పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ పూర్ణిమ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాలలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈసందర్భంగా టి.వంశీ కృష్ణ, డాక్టర్ లక్ష్మీ పూర్ణిమ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, ప్రసాదాలు నైవేద్యం పెట్టారు. ఈ నేపథ్యంలో నాటి నుంచి నేటి దాకా పూజలందుకున్న గణపతికి బుధవారం కోటిరెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులతో కలిసి ఉట్టి కొట్టి గణేశ్ నిమజ్జన వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పులిహోర. కేసరి ప్రసాదాన్ని వితరణ చేయడం జరిగింది. ఇందులో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు
పూజల్లో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగ్‌రావు

గజ్వేల్: సెప్టెంబర్ 17 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో శ్రీ విఘ్నేశ్వర యూత్ రజక సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.మూడవ రోజు బుధవారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణకర్ పద్మాబాయి నర్సింగ్‌రావు హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వార్డు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తులందరి నడుమ శాంతియుత వాతావరణంలో మంగళప్రదంగా సాగాలని కోరుకున్నారు.అనంతరం వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగ్‌రావును నిర్వాహకులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి శంకర్,తాళ్ల నాగరాజు,శంభుగారి ప్రశాంత్, లచ్చుగారి లక్ష్మణ్,సుంకరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

